


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శనివారం 17 జనవరి 2026

వైఎస్ఆర్ కడప మరియు అన్నమయ్యజిల్లా

పేజీలు - 08




# MRO (మెగా రెవెన్యూ ఆఫీసర్)

పని కో రేటు

కరెక్షన్ కింగ్‌ల కోసం కలెక్షన్ కింగ్‌లు

కలెక్షన్ కేంద్రాలుగా స్వగృహాలు

ఏ రేట్ అయినా కుటుంబ సభ్యులతో మాట్లాడాల్సిందే

కాసులు ఇవ్వందే ఫైల్స్ కదలవ్

లీగల్ ఇల్లీగల్‌తో పనిలేదు,, పైసలే ప్రాధాన్యత

ఆ ఎమ్మార్వో రూటే సపరేటు

ఆ రూటు అన్ని విధాలా సహకరిస్తున్న ఆ అధికారి

ప్రభుత్వమేదైనా పైసలకే ప్రాధాన్యత

కడప జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్; స్వగృహ ఫుడ్స్ మన ఇంటి వంటలు లాగా ఉంటాయి కాబట్టి అవి తింటే ఎంతో ఆరోగ్యమని చేస్తున్న వ్యాపార ప్రచారం మనం చూస్తూనే ఉంటాం. అయితే రాజంపేట నియోజకవర్గంలోని ఒక ఎమ్మార్వో ..మిగతా 2పేజీలో

ఎమ్మార్వో అంటే మండల రెవెన్యూ ఆఫీసర్ అని అర్థం. అయితే కడప జిల్లా రాజంపేట నియోజకవర్గంలోని ఓ ఎమ్మార్వో ఎమ్మార్వో అర్థమే మార్చేసి మెగా రెవెన్యూ ఆఫీసర్ గా అవతారం ఎత్తి మెగాస్టార్ చిరంజీవి సినిమాల కంటే ఎక్కువ కలెక్షన్లను కొల్లగొడుతున్నారని జోరుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. సినిమా వాళ్ళైనా కోట్లు ఖర్చుపెట్టి ఆ సినిమా హిట్ అయితేనే కలెక్షన్లు వస్తాయి. కానీ ఈ ఎమ్మార్వో మాత్రం రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ జీతం చేసుకుంటూ ప్రజలకు సేవలు చేయాల్సింది పోయి ఎక్కడ నొక్కితే ఏ వ్యాధి నయమవుతుందో తెలిసిన డాక్టర్ లా తన వద్దకు వచ్చే భూ సమస్యలపై ఎటువంటి పరిష్కారం చూపకుండానే ఎవరు డబ్బులు ఎక్కువ ఇస్తే వారికి వంత పాడుతూ నోటీసులు ఇస్తూ గుర్తు చప్పుడు కాకుండా బేరసారాలు ఆడుతూ, అడ్వాన్సులు పుచ్చుకుంటూ మిగిలిన అమౌంట్ ఇవ్వకపోతే ఆ ఫైల్స్ ని రిజెక్ట్ చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు కోడైకొస్తున్నారు. ఈ రెవిన్యూ ఆఫీసర్ అడుగులకు మడుగులొత్తుతూ ఆ మెగా రెవిన్యూ ఆఫీసర్ చేసే అవినీతికి ఆ అధికారి కింద పనిచేసే ఒక అధికారి పూర్తి సహకారం అందిస్తుండడం తో రాజంపేట నియోజకవర్గంలోని ఆ మండలంలో రైతులు రెవిన్యూ కార్యాలయానికి వెళ్లాలంటే హడలి పోతున్నారని పలువురు తెలియజేస్తున్నారు.

## సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

### ఎస్పీ ధీరజ్ కునుబిల్లి



మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని అమాయక ప్రజల ఆశను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు సరికొత్త మోసాలకు తెరలేపుతుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి శుక్రవారం జిల్లా ప్రజలకు సూచించారు.ఫోన్ పే ద్వారా మీకు రూ.5 వేలు నగదు బహుమతి వచ్చిందంటూ సోషల్ మీడియాలో వస్తున్న లింకులను నమ్మవద్దన్నారు. పొరపాటున అలాంటి లింకులపై క్లిక్ చేస్తే మీ ఖాతా ఖాళీ అవుతుందన్నారు. వాట్సాప్ గ్రూపుల్లో పొంగల్ గిఫ్ట్ వోచర్ క్లెయిమ్ చేయండి లేదా క్యాష్ బ్యాక్ రివార్డ్ పేరుతో వస్తున్న మెసేజ్‌లు వందకు వందశాతం నకిలీవని,ఆ లింకులను క్లిక్ చేయడం వల్ల మీఫోన్ హ్యాక్ అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.తప్పుడు సమాచారం పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు.పొరపాటున ఎవరైనా ఇలాంటి లింకులు క్లిక్ చేసి నగదు నష్టపోయినట్లయితే,మొదటి గంటలోపు 1930 అనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేస్తే సకాలంలో పోలీసు స్పందించి తగుచర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు.కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.

## పులివెందుల గడ్డపై మారుతున్న రాజకీయ సమీకరణాలు

వైసీపీ నుంచి భారీగా చేరికలను ఆహ్వానించిన బీటెక్ రవి

పులివెందుల, మేజర్‌న్యూస్:



4లో

## కత్తులు దూచిన కోళ్లతో పోటీలు చేతులు మారిన వేలకోట్లు



ప్రొద్దుటూరు టౌన్,మేజర్‌న్యూస్: జిల్లాల వ్యాప్తంగా కోళ్ళ కత్తులు దూచాయి. నువ్వా నేనా అని కోడి పుంజులు తలపడ్డాయి. పొరుగు రాష్ట్రాల నుండి నుండి రాజకీయ నాయుకులు, వ్యాపారులు కూడ వచ్చారు. పందెలలో పాల్గొన్నారు. మూడు రోజులు నుండి జరుగుతున్నా, పోలీస్‌లు కూడా ప్రేక్షకులులా కన్పించారు. ప్రతి చోట పేకాటలు, మూడు ముక్కలాటలు. కోత ముక్కలాటలు. ఒక్కొక్క చోట ఎన్నెన్ని వందల కోట్లు చేతులు మారాయో ఏ ఒక్కరూ వాస్తవాలు చెప్పలేక పోతున్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నెన్ని వేల కోట్లు చేతులు మారాయో? అసలు విషయం ఏమిటంటే ఏనుగు బ్రతికినా పదివేలు చచ్చినా పదివేలు అనే సామెత వుంది. అలాగే కోడి పుంజు బ్రతికుంటే వందలు, వేలు పంధాలతో చేతులు మారిన వేల కోట్లు. ఈ కోడి పంధాలను అటు కోర్టు తీర్పులు ఇటు పోలీస్ బందోబస్థులు ఆపలేక పోతున్నాయి. పాలకులు చేతులెత్తేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, రాజకీయ పార్టీల నాయుకులు స్వయంగా కోడి పంధాలలో పాల్గొంటున్నారు. ఊరురా కోడి పంధాలు యదేచ్ఛగా పేకాటలు పందెలలలో చురుకుగా పాల్గున్న మహిళలు చేతులు మారిన వేల కోట్లు మూడు రోజుల నుండి ఇవే జరుగుతున్న, పోలీస్‌లు మౌనంగా చూస్తున్నారే ..మిగతా 2పేజీలో

## సతులున్ వెంటరాగా.... కదిలిన దేవదేవుళ్ళు!!



### పల్లె పల్లెలో..పార్వేట..?

వాడ వాడల సంబరాలు... పరికిణీలతో ఆడపిల్లలు,,పట్టు చీరల సొబగులతో మహిళలు... పంచ కట్టు పౌరుషాలతో పురుషులు... పార్వేట ఉత్సవాలు ఆనంద లిభక్తిపారవశ్యాలతో ఊగిసలాడాయి



రాజుపాళెం,మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైనవెల్లాలలో సంక్రాంతి పండగ రోజు గురువారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి హనుమత్ వాహనంపై గంగా పార్వతీ సమేత శ్రీ భీమలింగేశ్వర స్వామి నంది వాహనంపై సతులన్ వెంటరాగా స్వామి వార్ల పార్వేటఉత్సవం ప్రారంభమైంది,బెంగళూరు నుంచి తెప్పించిన ప్రత్యేక రంగురంగుల పుష్పాలతో స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను అలంకరించి వాహనాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు, ఆలయ సాంప్రదాయ ప్రకారం ప్రత్యేక పూజలు అనంతరంతప్పెట్లు మేళ తాళాలు చెక్కభ జనల నృత్యాలతో పార్వేట ఉత్సవం గ్రామాలకు బయలుదేరింది, స్వామి అమ్మవార్ల పార్వేట ఉత్సవ మూర్తులకు ప్రత్యేక ఆహ్వా నితులు మాజీ జెడ్పిటిసి సభ్యులు తోట మహేశ్వరరెడ్డి ..మిగతా 2పేజీలో

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా ANNAMAIAH అన్నమయ్య జిల్లా
శనివారం
17 జనవరి 2026

## సేవే సంకల్పంగా ముందుకు సాగుతున్న మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



**ప్రొద్దుటూరు టౌన్ మేజర్‌న్యూస్:** స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు కె.నరసింహులు అనే వృద్ధుడు అనారోగ్యం చేత మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి శుక్రవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,టౌన్ ప్రెసిడెంట్ సుబాహన్, కృప అగ్ని షారోన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు, సురేష్, కిరణ్ కుమార్ పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి అంత్యక్రియలను పూర్తి చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు మాట్లాడుతూ సమాజంలో ఎవరూ లేని వారికి కూడా గౌరవప్రదమైన అంతిమ సంస్కారాలు జరగాలని ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమం చేపట్టామని తెలిపారు. మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ నిరంతరం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతూ, అవసరంలో ఉన్న వారికి అండగా నిలుస్తుందని ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు. మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్ధులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరారు. 82972 53484, 9182244150.

## ఇడమడక గ్రామంలోలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం నందు పారువేట కార్యక్రమం

### హాజరైన టిడిపి నాయకులు బోరెడ్డి వెంకటరమణారెడ్డి, మిల్లు శ్రీనివాసులు యాదవ్



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ఇడమడక గ్రామంలోపారువేట కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, టిడిపి నాయకులు మిల్లు శ్రీనివాసులు యాదవ్,తాటి శ్రీనివాసులు, సర్పంచ్ చింతల పూరి నరసమ్మ, సంక్రాంతి పండగ పురస్కరించుకుని గురువారం సంక్రాంతి పండుగ రోజున శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ సమీపంలో ఆరు పేట కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ముండా తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు మిల్లు శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మీ చెన్నకేశవ స్వామి పారువెట కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. మండల ప్రజలందరికీ శుభాకాంక్షలు అని వారు తెలిపారు. ఈ సంవత్సరం రైతులు పాడిపంటలతో చల్లగా ఉండాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇడమడక టీడీపీ నాయకులు వెంకటేశ్వర్లు, మద్దం వెంకటరమణ, టిడిపి నాయకులు గంగిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి,చెన్న కృష్ణ యాదవ్, చెన్ను బోయిన సంజీవరాయుడు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చేతులు మారిన వేల కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

తప్పా, కోర్టు తీర్పును అమలు చేయటం లేదు. శాంతి బద్రతలు మాత్రమే పర్యవేక్షన్నారు. మంత్రులు, ప్రజాప్రతినిధులే, తెరవెనుకుండి, ఈ తతంగాలను నడిపిస్తున్నారు అనే ఆరోపణలు లేకపోలేదు. అదేమిటంటే సాంప్రదాయాలు అంటున్నారు. పందేలు జరుగుతున్న చోటకి పోలీస్‌లు, అటు ప్రక్కకే వెళ్ళటం లేదు. ఒకప్పుడు గోదావరి జిల్లాలకే పరిమితమైన కోళ్ల పందెలు, రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాయి. కడప జిల్లాలో జమ్మలమడుగు, కమలాపురం, మైదుకూరు, లక్కిరెడ్డిపల్లి తదితర ప్రాంతాల్లో ఈ జూదాలు జరిగినట్టు ఆరోపణలు వచ్చాయి. సంప్రదాయాల పేరట జరుగుతున్న హింసలను కోర్టులు అడ్డుకోవాలని చూచినప్పటికీ పోలీస్ యెంత్రాంగం నిమ్మకు, నీరెత్తినట్లు వ్యవహరించిందని విమర్శలు వచ్చాయి. మహాభారత యుద్ధాని, శ్రీకృష్ణ భగవానుడు కూడా, ఎలా ఆపలేకపోయారో సంక్రాంత్రి పండుగ సమయంలో కోడి పందెలను, కోర్టులు కూడ ఆపలేక పోయాయి. కారణం పోలీసులు తమ బాధ్యతలను సక్రంమంగా నిర్వహించక పోవటానికి కారణం అధికారం వత్తిళ్ళే అని, కొందరు పోలీసులు చెబుతున్నారు. ఈ కోడి పందెలను, మిలిటరీ మాత్రమే ఆపగలదని, ఆ రోజులు ఎప్పుడు వస్తాయో అని ఆశగా ఎదురు చూడటమే అంతకన్నా చేసేది ఏమి లేదని ప్రజలు వాపోతున్నారు.

## గోదావరి కల్చర్ కడపకు అంటించారు

### మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు టౌన్, మేజర్‌న్యూస్:** గోదావరి జిల్లాల సంప్రదాయాలను కూటమి ప్రభుత్వం కడప జిల్లాకు తీసుకొని వచ్చి ఈ జిల్లాను సర్వ నాశనం చేసారని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ సంక్రాంతి పేదవాడికి పచ్చడి మెతుకులు మిగిలిస్తే అధికార పార్టీ వారికి మాత్రం పెద్ద ఎత్తున విలాస వంతమైన జూదం ఆడుతూ ఆహ్లాదకరంగా గడిపారని తెలిపారు. పేదవాడు మాత్రం నిరుత్సాహంతో పండుగ జరుపుకున్నారని, గోవా నుండి అమ్మాయిలు జూదం కోడి పందేలు, రమ్మీ కాసినో రాష్ట్రం మొత్తం 1500 వందల కోట్లు సంక్రాంతి పండుగ సందర్భంగా జూదరులను కూటమి ప్రభుత్వం ప్రోత్సహిచిందని ఆరోపించారు. పులివెందుల, కమలాపురం, కడప జమ్మలమడుగు దేవగుడి చుట్టు పక్కల ప్రాంతాల్లో పెద్ద ఎత్తున జూదానికి ఈ ప్రభుత్వం ప్రోత్సహించిందన్నారు. అధికారులు, పోలీసులు మాత్రం ప్రేక్షక పాత్ర వహించారని, నాయకులు జూదాలను ప్రోత్సహిచి సమాజాన్ని యువతను సర్వనాశనం చేసారని దుయ్యబట్టారు. మా ప్రభుత్వంలో వినాయక చవితిని సాంప్రదాయ పద్ధతిగా జరుపుతూ డీజేలకు కూడా అనుమతి లేకుండా చాలా పద్ధతిగా నిర్వహించామని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వంలో మాత్రము విచ్చలవిడిగా జూదము కోడిపందాలు మద్యము బహిరంగంగా విచ్చలవిడిగా నిర్వహించి ప్రజలకు తప్పుడు సందేశాలను ఇస్తూ జూదాలను ప్రోత్సహించి ప్రజలను యువతను సర్వనాశనం చేస్తూ తప్పు దారి పట్టిస్తున్నారని కూటమీ ప్రభుత్వం పై దుమ్మెత్తి పోశారు. ప్రజలకు ఏ సందేశం ఇవ్వాలని ఈ ప్రభుత్వాన్ని నడుపుతున్నారని ప్రశ్నించారు.

## సతులున్ వెంటరాగా.. కదిలిన దేవదేవుళ్ళు!!

(మొదటి పేజీ తరువాయి)



ఉత్సవ కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి ఆలయ ఈవో కె,వి,రమణ మండల టిడిపి నాయకులుదుద్దేల సుబ్బిరెడ్డి ఆలయ మాజీ చైర్మన్లు సుంకు గారి రామ సుబ్బారెడ్డి నల్లదిమ్ము వెంకటరామిరెడ్డి తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం గోపాయపల్లె గ్రామ పొలిమేర వద్ద ఆ గ్రామ మహిళలు ప్రజలు భజన సంకీర్తనలతో స్వామివారిని కీర్తించారు సర్పంచ్ జిరెడ్డి గోవర్ధన్ రెడ్డి జెడ్పిటిసి సభ్యురాలు అంజనీకుమారి పార్వేట ఉత్సవానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు,గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి కుటుంబ సభ్యులు పార్వేట ఉత్సవానికి ఆహ్వానం పలికి గ్రామ చావడిలో స్వామివారి వెంట వచ్చే పరివారానికి గ్రామ ప్రజలకు తాంబూలంతో సత్కరించారు నంద్యాల జిల్లా మల్లవేముల గ్రామంలో పార్వేట ఉత్సవం కొనసాగింది ఆ తర్వాత రాజుపాళెం మండలంలోని దద్దనాల,పగిడాల,కుమ్మరపల్లె పర్లపాడు గ్రామాల్లో అర్ధరాత్రి వరకు పార్వేట ఉత్సవం జరిగింది. ఈ పార్వేట ఉత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రొద్దుటూరు రూరల్ సీఐ నాగభూషణం ఎస్ఐలు ప్రణయ్ కుమార్ రెడ్డి, కె,పి,రాజు ఆధ్వర్యంలో పటిష్ట పోలీసు బందోబస్తు నిర్వహించారు

### పల్లకిలోఊరేగినస్వామివార్లు



కనుమ రోజు శుక్రవారం సాయంత్రం టంగుటూరులో జరిగిన పార్వేట ఉత్సవంలోపెద్ద ఎత్తున మహిళలు గ్రామ ప్రజలు బంధువులరాకతో జనసంద్రమైంది. పార్వతి సమేత శ్రీ సోమేశ్వర స్వామి వీరభద్ర స్వామి నంది వాహనంపై,రుక్మిణి సత్యభామ సమేత శ్రీ మదన గోపాల స్వామి సతులన్ వెంటరాగా స్వామివారి ఉత్సవ మూర్తులను పల్లకిలో భక్తులు మోసుకుంటూ పార్వేట ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ ఉత్సవం వెంబడి యువకుల కేరింతలు దేవతామూర్తుల వేష ధారణ చెక్కభజనలతో ఈ ఉత్సవాలకు గ్రామ ప్రజలు బ్రహ్మరథం పట్టారు గ్రామ పొలిమేర దగ్గర్లో ఉత్సవానికి నాందిగా గొర్రెను వదిలారు ఈపా ్వేట ఉత్సవాల కార్యక్రమంలో ఆలయ ఈవోశ్రీధర్, రాచంరెడ్డి శివశంకర్రెడ్డి రాంజనేయరెడ్డి, సంజీవరెడ్డి కొట్టాల జగన్‌మోహన్ రెడ్డి గోన ప్రభాకర్ రెడ్డి వెలవలిప్రతాపరెడ్డికృష్ణారెడ్డి,హరిచంద్రారెడ్డి సుధాకర్ రెడ్డి వెంకటసుబ్బన్న జయుడు విశ్వనాథరెడ్డి వెంకటరెడ్డి కిషోర్ రెడ్డి భూపాల్ రెడ్డి సుంకు గారి నరసింహారెడ్డి ఆదినారాయణ రెడ్డి దేవస్థానం సిబ్బంది రామ మోహన్, రంగేశ్ రెడ్డి ఆలయ అర్చకులు పాల్గొన్నారు

## MRO (మెగా రెవెన్యూ ఆఫీసర్)

(మొదటి పేజీ తరువాయి)



తన కరెక్షన్ కూడా తమ స్వగృహంలో గుట్టు చప్పుడు కాకుండాద చేస్తూ ఆఫీసులో డీల్స్, హౌస్ లో కలెక్షన్స్ అనేలా గట్టిగానే వసూలు చేస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా తన దగ్గరికి సమస్యల పరిష్కారం కోసం వచ్చే రైతులకు అది నిబంధనల మీద ఉన్నా లేకున్నా ఆ అధికారి టార్గెట్ ను రీచ్ అయితేనే వారి పని సులువుగా పూర్తవుతుంది. ఒకవేళ అలా పూర్తికానిపక్షంలో ఆ అధికారి కి ఆఫీసులో కాకుండా వారి ఇంట్లో ముడుపులు సమర్పించుకుంటేనే పనవుతుంది తప్ప లేకుంటే మీకు ఏ నాయకుడు చెప్పినా, ఏ అధికారి చెప్పినా పట్టించుకునే పరిస్థితి ఆ మండలంలో కనిపించడం లేదు. మరి ప్రభుత్వం ఏదైనా తన తీరు ఇంతే అని పైకి నీతివంతంగా నిధులు నిర్వహిస్తున్నామని చెప్పుకుంటూ లోపల మాత్రం రైతులను నానా ఇబ్బందులు పెడుతూ వారి కి ఆ రెవెన్యూ అధికారి చుక్కలు చూపిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

### ఇల్లే కలెక్షన్స్ సెంటర్

ఎవరైనా పనిచేసేందుకు జీతాలు తీసుకుంటారు. అయితే ఈ ఎమ్మార్వో మాత్రం జీతం ఎక్కడికి రాదని, ఉన్నత అధికారుల కార్యక్రమాలకు, ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రభుత్వ కార్యక్రమాలకు తాము ఎక్కడ నుండి డబ్బులు తేవాలని చెబుతూ మట్టి నుండి ఇసుక దాకా, మ్యుటేషన్ నుండి కరెక్షన్ దాకా ప్రతి పనికి ఒక రేటు పెట్టి అందిన కాడికి దోచుకుంటూ ఇంటినే కలెక్షన్ సెంటర్ గా మార్చేసుకుని, కుటుంబ సభ్యులనే కలెక్షన్ ఏజెంట్గా తయారు చేసుకుని వసూళ్లు చేయడంలో రికార్డు సాధించేలా ఆ ఎమ్మార్వో పని చేస్తున్నారని, ఎవరైనా ఫిర్యాదు చేసిన అవతలవారు పేదలు అయితేనే చర్యలు తీసుకుంటారు, లేదంటే మాత్రం అవతల వారి పచ్చ నోట్లోకి లొంగిపోయి ఫిర్యాదు చేసిన వారి వివరాలు అవతల వారికి అందించి ఫిర్యాదుదారులపైనే ఫిర్యాదు చేయించేలా ఈ మెగా రెవిన్యూ ఆఫీసర్ చేస్తున్న ఆగడాల అన్ని ఇన్ని కావని పలువురు ఆరోపణలు గుప్పిస్తున్నారు.

### ఎమ్మార్వోకి పిఆర్ఓ

రెవిన్యూ శాఖలో ఎమ్మార్వో తర్వాత క్రింది స్థాయిలో ఉండే ఒక ఉద్యోగి ఎమ్మార్వో కి పిఆర్ఓ గా పనిచేస్తున్నడం, ఎమ్మార్వో పై ఈగ వాలకుండా అటు రాజకీయ నాయకులను, ఇటు ఉన్నతాధికారులను మేనేజ్ చేయడంలో ఒక క్రింది స్థాయి అధికారి పడుతుంది కష్టం చూస్తుంటే కరెక్షన్ కింగ్ కోసం కలెక్షన్ కింగ్ ఎలా కష్టపడుతున్నారో స్పష్టంగా అర్థమవుతుంది. రాజంపేట నియోజకవర్గంలో ఈ ఎమ్మార్వో చేస్తున్న ఆగడాలు చూస్తుంటే తమకు నచ్చితే ఏదైనా చేస్తాం, నచ్చకపోతే వారు పేదలైన పెద్దలైన అడ్డగోలు నిబంధనలు పేరు చెప్పి వారు గొంతు నులుముతాం అనేలా పరిస్థితి తయారయింది. మరి ఈ మెగా రెవిన్యూ ఆఫీసర్ బాగోతం ఒక్కొక్కటిగా వెలుగు తీస్తూ రెండు మూడు రోజులలో స్పష్టమైన ఆధారాలతో ఈ ఎమ్మార్వో బాక్సాఫీస్ బద్దలయ్యేలా నేటి దినపత్రిక సూర్య వార్తలు ప్రచురించబోతుంది. మరి ఇంతకీ ఆ మెగా రెవిన్యూ ఆఫీసర్ ఎవరు అని మీకు డౌట్ వస్తుంది కదా. ఇప్పటికే ఈ కథనం చదివిన చాలామంది బాధితులకు అర్థమయ్యే ఉంటుంది. బాధితులు కాకుండా మిగిలిన వారికి అర్థం కావాలంటే రెండు రోజులు ఆగాల్సిందే.

## రక్త దాతకు సత్కారం



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** కడప నగర పాత మున్సిపల్ ఆఫీస్ వద్ద లగేజ్ ఆటో డ్రైవర్ గా సేవలందిస్తున్నా టీ అయ్యప్ప తన వంతుగా దాదాపు 51వ సార్లు రక్తదానం చేస్తూ రక్తదాతగా గుర్తింపు పొందిన అయ్యప్పను సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఎం.ఎం హాస్పిటల్ నందు సీనియర్ వైద్యులు డాక్టర్ ఎస్.మహబూబ్ పీర్,గౌస్ నగర్ టిడిపి నాయకులు షేక్ అమానుల్లా లు ఘనంగా సత్కరించారు, ఆటో డ్రైవర్ గా జీవిస్తూ తన వంతుగా రక్త కొరత ఆపదలో ఉన్న వారికి తెలిసిన వెంటనే రక్త దానమును చేస్తూ చేస్తున్న రక్తదాత అయ్యప్ప అభినందనీయుడు అని వారు కొనియాడారు, ఈ కార్యక్రమంలో రాయల్ కరీం సేవా సమితి అధ్యక్షులు అబ్దుల్ రాయల్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో బాకరాపేట శ్రీ కోదండ రాముని గ్రామోత్సవం



సిద్ధవటం మేజర్ న్యూస్ : సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామంలో వెలసిన శ్రీ కోదండ రామాలయంలో మకరసంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామి వారి గ్రామోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక భక్తులు స్వామి వారి ఉత్సవ విగ్రహాలకు నూతన పట్టు వస్త్రాలు, పుష్పమాలికలతో సుందరంగా అలంకరించారు.ట్రాక్టర్ పై స్వామి వారిని కొలువు తీర్చి గ్రామ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. దారి పొడవునా భక్తులు స్వామి వారిని దర్శించుకుని కాయకర్పూరం సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా కళాకారులు వివిధ వేషధారణలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది.చిన్నారులు పెద్దలు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని తిలకించారు. భక్తులకు నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందించారు.

# కొత్తపల్లి నాగార్జున నాయుడు ఇంట ఘనంగా సంక్రాంతి వేడుకలు

## - ముఖ్యఅతిథిగా హాజరైన వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : మండలంలోని కొత్తపల్లె నందు వైఎస్ఆర్సిపి నాయకులు నాగార్జున నాయుని వారి ఇంట సంక్రాంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.వారి కుటుంబ సభ్యులు ఆహ్వానం మేరకు మదనపల్లి నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ ముఖ్యఅతిథిగా హాజరై సందడి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మన సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని,ఇటువంటి కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.గ్రామాలలో సంక్రాంతి శోభ సంతరించుకుందని,ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి రైతుల ఇంట సిరుల కురవాలని ఆకాంక్షించారు.పర్వదినాలను నాగార్జున నాయుడు కుటుంబ సభ్యులు ఎంతో అద్భుతంగా జరుపుకుంటారని ప్రశంసించారు.అనంతరం అందరితో కలిసి విందు భోజనంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వైకాపా మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.రెడ్డి,యువజన విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఇర్ఫాన్ షేక్,కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,మహేష్ బాబు,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మాధవరెడ్డి,నాగార్జున నాయుని సతీమణి ఎం.అనురాధ,కుమారుడు రెడ్డి గోపాల్ (చార్టెడ్ అకౌంటెంట్),రెడ్డి రాణి,రెడ్డి స్వప్న,శ్రీ విద్యావికాస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శివశంకర్ నాయుడు,సురేఖ వైసీపీ నాయకులు,కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి లోకేష్ బాబును కలిసిన ఆర్.జె.వెంకటేష్



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : తమ స్వగ్రామమైన నారావారిపల్లెలో సంక్రాతి వేడుకలకు కుటుంబ సమేతంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన తనయుడు మంత్రి నారా లోకేష్ బాబులు విచ్చేసి న సంగతి విధితమే.ఈ నేపథ్యంలో అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఆర్.జె.వెంకటేష్ నారావారిపల్లెకు చేరుకుని మంత్రి లోకేష్ బాబును మర్యాదపూర్వ కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ మంత్రి లోకేష్ బాబు తనను ఎంతో ఆప్యాయంగా పలకరించారన్నారు.నియోజకవర్గంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలవుతున్న తీరుపై ఆరా తీశారన్నారు.మంత్రి లోకేష్ ఎంతో పరిణితి కలిగిన నాయకుడని,ప్రజలతో మమేకమై సంక్రాంతి సంబరాలు జరుపుకోవడం శుభసూచకమన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుచూపు రాష్ట్రాన్ని సంక్షోభం నుండి సంక్షేమం వైపు నడిపిస్తోందని కొనియాడారు.కూటమి పాలనలో ఏపీ సర్వతోముఖాభివృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

# అంబరాన్నంటిన పల్లెటూరు సంక్రాంతి సంబరాలు

## ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ,ముక్క సాయి వికాస్ రెడ్డి, తాతంశెట్టి నాగేంద్ర, రాజు కుంట నరసింహకు స్వాగతం పలికిన ప్రజలు



చిట్వేలి మేజర్ న్యూస్ : సంక్రాంతి అంటే పల్లెల్లో అంబరాన్ని అంటే ఎలా సంబరాలు జరుపుకోవడం ప్రతి రైతు ఇంత ఆనందాన్ని నింపే సంక్రాంతి కావాలని ప్రతి రైతు పాడిపంటలతో తులతూగాలని యువత అన్ని రంగాలలో ముందుండి భవిష్యత్తులో పుట్టిన ఊరుకు కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని. ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జి ముక్కరూపానంద రెడ్డి, కుమారుడు టిడిపి యువ నాయకులు ముక్క సాయి వికాస్ రెడ్డి, తాతంశెట్టి నాగేంద్ర, టిడిపి యువ నాయకులు రాజు కుంట నరసింహ, రాజు కుంట ఎంపీటీసీ నానబాల నాగార్జున ,అన్నారు. చిట్వేలి మండల పరిధిలోని చిల్లా వాళ్ల పల్లి, గ్రామంలో కృష్ణుని ఆలయ ఆవరణలో సంక్రాంతి సంబరాలు ఆ గ్రామ ప్రజలు కన్నుల విందుగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంత చిన్న గ్రామంలో కూడా ఐకమత్యాన్ని చాటుతూ సంబరాలు జరుపుకోవడం అభినందించదగ్గ విషయమని పేర్కొన్నారు. ప్రతి ఒకరి కళ్ళల్లో ఆనందాన్ని నింపే సంక్రాంతి కావాలని వారు ఆకాంక్షించారు. యువతలో పట్టుదల అవసరం అన్నారు. పాడిపంటలతో రైతన్నలు సుఖ సంతోషాలు ఆ భగవంతుడు అందించాలని వారు కోరారు. వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు పూర్వికులు పూరే గుడిసెల్లో నివాసం ఉన్న వాటిని ప్రకృతి సోయగాల నడుమ అందంగా చూపించడం కలిసికట్టుగా గ్రామ ప్రజలందరూ ఈ సంక్రాంతి జరుపుకోవడం శుభ పరిణామం అన్నారు. అనంతరం పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఆ గ్రామ ప్రజలు పెద్దలు ఏర్పాటు చేశారు. యువత చిందులేస్తూ స్టేజిపై అలరించారు. సాంస్కృతిక సాంప్రదాయ దుస్తులను బాలికలు ధరించి చెక్కభజన ఏర్పాటు చేశారు. వచ్చిన ప్రముఖులకు ఘన సత్కారం నిర్వహించి పూలమాలలు వేసి సంబరాలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాదాసు నరసింహ, ఉప్పలపాటి శివప్రసాద్ రాజు, గొబ్బిళ్ళ చంగల్ రాయుడు, రంగయ్య యాదవ్, చంద్రమోహన్, బొంతల శివ నాగేశ్వరరావు, కంచర్ల సుధీర్ కుమార్ రెడ్డి, మాదాసు శివ, కావేరి అవినాష్, పెద్దం గారి సాయి, పసల శివ, ఓబినేని దినేష్, తోట శివప్రసాద్, సువారపు హరిప్రసాద్, కూటమి నాయకులు ఆ గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాలు ప్రతి ఇంట సిరులు పండాలి

## ఖాది గ్రామీణపరిశ్రమల చైర్మన్ కస్తూరి కోటేశ్వర చౌదరి



చిట్వేలి మేజర్ న్యూస్ : చిట్వేలి మండల పరిధిలోని కస్తూరి వారి పల్లెలో సొంత గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాది మరియు గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కేకే చౌదరి, కుటుంబ సభ్యులతో కలిసి సంక్రాంతి జరుపుకున్నారు. పెనగలూరు మండలం చిట్వేలి మండలం, నూతనంగా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కాకర్ల నాగార్జున నాయుడు, ఎం జర్ల నారాయణరెడ్డి, కమిటీ సభ్యులతో కలిసి కేకే చౌదరిని, ఘనంగా సత్కరించారు. గ్రామస్తులతోనూ మండల ప్రజలతో కాసేపు ముచ్చటించారు. అనంతరం కేకే చౌదరి, మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కన్న తల్లి లాంటిది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, సారథ్యంలో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు మనమందరం సమిష్టిగా కృషి చేయాలని నూతనంగా ఎన్నికైన వారికి సూచించారు. సొంత ఊరిలోని పెద్దలను గౌరవిస్తూ మండలంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్రాంతి పండుగ తెలుగు ప్రజల సాంప్రదాయాలకు పుట్టినిల్లు అన్నారు. భోగి మంటలు అంటేనే చెడును విడిచి మంచిని ఆహ్వానించడం అన్నారు. అది మనకు తెలుగు ప్రజలు అందించిన వరమన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. సొంత కుటుంబ సభ్యులతో జరుపుకోవడం అంతకంటే టిడిపి కుటుంబ సభ్యులను కలుసుకోవడం చాలా ఆనందాన్నిచ్చింది అన్నారు. రైల్వే కోడూరు నియోజకవర్గ పెద్దలకు ప్రతి టిడిపి కుటుంబ సభ్యులకి సంక్రాంతి సిరిసంపదలు ఇవ్వాలని ఆయన భగవంతుడు ఆశీస్సులు అందించాలనికోరారు. పార్టీ అంటే మన బాధ్యతాన్ని బాధ్యతగా వ్యవహరించి ప్రజల పక్షాన నిలిచి ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా పార్టీ అభివృద్ధి చెందే దిశగా ముందుకు వెళ్లాలని చిట్వేలి మండల పెనగలూరు మండలాలకు చెందిన నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కార్యదర్శులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అభిమానులు కస్తూరి వారి పల్లె ,గ్రామ ప్రజలు మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ బలోపేతానికి ఆరేటి వాసు సేవలు అమోఘం

## - పుట్టినరోజు వేళ కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి ప్రశంసలు



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఎమ్మార్పీఎస్ బలోపేతానికి ఆరేటి వాసు సేవలు అమోఘమని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి ప్రశంసించారు. శుక్రవారం బెంగళూరు రోడ్డులోని కాలనీ గేట్ నందు ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు ఆరేటి వాసు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ వేడుకలకు సర్పంచ్ పసుపులేటి చలపతితోపాటు ఎంఎస్పి జాతీయ నాయకులు నరేంద్రబాబు హాజరై గజమాలతో సత్కరించి కేక్ కట్ చేసి ఆరేటి వాసుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పసుపులేటి చలపతి మాట్లాడుతూఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ స్ఫూర్తితో నరేంద్రబాబు సారథ్యంలో ఏబిసిడి వర్గీకరణ పోరాటంలో వాసు క్రియాశీలక పాత్ర పోషించారన్నారు.బడుగు,బలహీన వర్గాల సమస్యల పరిష్కారం కోసం ఆయన అలుపెరగని పోరాటం చేస్తున్నారని కొనియాడారు.తనకు వ్యక్తిగతంగా ఆయన ఎంతో ఆత్మీయుడని గుర్తు చేశారు.నియోజకవర్గంలో ఎమ్మార్పీఎస్ బలోపేతానికే కాకుండా ప్రజాసమస్యల పరిష్కారానికి నిర్విరామ కృషిచేస్తున్న ఆరేటి వాసు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మిలిటరీ శివారెడ్డి,బీవైఎస్ అధ్యక్షులు పునీత్ కుమార్,కొండుపల్లి ప్రసాద్ బాబు,కొండుపల్లి ఆనంద్,కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాటకొండ బాబురెడ్డి జన్మదిన వేడుకలు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మదనపల్లె పట్టణం దేవతా నగర్ నందు గల చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో మదనపల్లె తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాటకొండ రంగారెడ్డి,సరస్వతమ్మల కుమారుడు సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు రాటకొండ రెడ్డెప్పరెడ్డి (బాబు రెడ్డి) పుట్టినరోజు సందర్భంగా ఆయన కుమారుడు రాటకొండ విష్ణువర్ధన్ రెడ్డి సంస్థలోని చిన్నారులకు మరియు ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పోషక విలువలతో కూడిన అన్నప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి మాట్లాడుతూ రాటకొండ బాబురెడ్డి పుట్టినరోజు వేడుకలు ప్రతి సంవత్సరం చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో జరుపుకుంటూ పిల్లలకు పోషక విలువలతో కూడిన అన్నదాన వితరణ చేయడం చాలా సంతోషకరమన్నారు.రాటకొండ బాబు రెడ్డికి కలియుగ ఆరాధ్య దైవం శ్రీనివాసుడి ఆశీర్వాదాలతో నిండు నూరేళ్ళు,ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలను ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ సంస్థ జ్ఞాపికను అందజేసి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం రాటకొండ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ అందిస్తున్న సేవలు అమోఘమన్నారు.ఇక్కడ పిల్లలు క్రమశిక్షణకు మారుపేరని ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులకు తాము ఎప్పుడు అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ నాయుడు,సురేష్,బాబు నాయుడు, అమ్మినేని నరేంద్ర,నాగిరెడ్డి, అయూబ్,భరత్,చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన బీటెక్ రవి

### పల్లె పండుగ 2.0'లో భాగంగా ఘనంగా ప్రారంభోత్సవాలు



**సింహాద్రిపురం, మేజర్‌న్యూస్:** సింహాద్రిపురం మండల పరిధిలోని ముసల్‌రెడ్డిపల్లె గ్రామంలో శుక్రవారం 'పల్లె పండుగ 2.0' కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను, పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామాల సమగ్ర అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యంగా 'పల్లె పండుగ' కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అజ్జుగుట్టు రఘునాథరెడ్డి పర్యవేక్షణలో ముసల్‌రెడ్డిపల్లెలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం, గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్న సింగం రెడ్డి అమర్నాథ్ రెడ్డిని బీటెక్ రవి వారి స్వగృహంలో పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి భరత్ రెడ్డి గారు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పద్మావతి ఓల్డ్ హెూమ్‌లో పండ్ల పంపిణీ

### ఐటీ వింగ్ ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి




**కలసపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని కలసపాడు గ్రామంలో ఉన్న పద్మావతి ఓల్డ్ హెూమ్ (సేవాశ్రమం)లో గురువారం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఐటీ వింగ్ ప్రెసిడెంట్ బాసిరెడ్డి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో అవ్వతాతలకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, పేదలు మరియు వృద్ధులకు సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఆశ్రమాల్లో ఏవైనా వసతుల లోపాలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే, తన శక్తిమేర సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వృద్ధులతో వారి ఆరోగ్యం, బాగోగుల గురించి మాట్లాడి కొంతసేపు ముచ్చటించారు. ఈ విధంగా వృద్ధులతో గడపడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. పుట్టినరోజులు, పెళ్లిరోజుల వంటి సందర్భాల్లో అనవసర ఖర్చులు చేయకుండా అభాగ్యులకు పండ్లు, ఆహారం పంచడం ఎంతో సంతృప్తిని ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ సీనియర్ రిపోర్టర్ తిరుపాల రెడ్డి, క్రిష్ణ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బొల్లవరంలో వేపచెట్టు పాలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని బొల్లవరంలో గురువారం వేపచెట్టుకు పాలు కారిన సంఘటన చోటు చేసుకుంది. స్థానిక బొల్లవరం లోని శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయం సమీపంలో ఉన్న ఒక వేపచెట్టు కు సంక్రాంతి పర్వదినం రోజు పాలు కారాయి. ఈ విషయం తెలుసుకున్న బొల్లవరం ప్రజలతో పాటు పట్టణం లోని చాలా ప్రాంతాల వారు కూడా వచ్చి చూస్తున్నారు. కాగా శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారు చెప్పిన కాలజ్ఞానం లో చాలా వరకు సంఘటనలు గతంలో చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో పట్టణంలో కూడా ఆయన చెప్పిన కాలజ్ఞానం నిజమై ప్రొద్దుటూరు ప్రజలను ఆశ్చర్యానికి గురి చేయడంతో పాటు, బ్రహ్మంగారి కాలజ్ఞానం నిజమైందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## పులివెందుల గడ్డపై మారుతున్న రాజకీయ సమీకరణాలు

### వైసీపీ నుంచి భారీగా చేరికలను ఆహ్వానించిన బీటెక్ రవి



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. తాజాగా పులివెందుల మున్సిపాలిటీ, పెద్దకొండప్ప కాలనీకి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు జగదీశ్వర్ రెడ్డి (ఎర్ర జగదీష్) తన అనుచరులు, సుమారు 50 కుటుంబాలతో కలిసి టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా పులివెందుల టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ బి.టెక్ రవి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. జగదీశ్వర్ రెడ్డి రాకతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఈ సందర్భంగా నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పులివెందుల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అట్టహాసంగా ముగిసిన కేపీఎల్ క్రికెట్ మ్యాచ్



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** బి. కొత్తపల్లె యూత్ ఆధ్వర్యంలో బి.కొత్తపల్లె గ్రామంలో నిర్వహించిన కేపీఎల్ (కొత్తపల్లె ప్రీమియర్ లీగ్) క్రికెట్ మ్యాచ్ అట్టహాసంగా నిర్వహించారు.. ఈ క్రికెట్ మ్యాచ్‌లో కాజీపేట మండలం, మైదుకూరు మండలంకు చెందిన క్రికెట్ టీములు పాల్గొన్నారు. ఇందులో ప్రథమ విజేతగా బి.తిప్పాయపల్లె టీం గెలుపొందింగా, రన్నరప్ గా బి.కొత్తపల్లి టీం నిలిచింది. ఈ కేపీఎల్ క్రికెట్ మ్యాచ్‌కు ఆర్గనైజర్‌గా సాయిరాం రెడ్డి, ముత్తూరు వెంకట రెడ్డి, బి. కొత్తపల్లె యూత్ వ్యవహారించారు. ప్రైజ్ మనీని యువనాయకులు ముత్తూరు వెంకటరెడ్డి, తవ్వ పుల్లారెడ్డి, ముత్తురు రమణారెడ్డి చేతుల మీదుగా అందించారు.

## యోగా గురువు అయ్యవారు రెడ్డికి సన్మానం



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** కడపకు చెందిన యోగా గురువు పాలెం పల్లె అయ్యవారు రెడ్డిని గురువారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆయన శిష్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అయ్యవారి రెడ్డి మాట్లాడుతూ తాను గత 28 సంవత్సరాలుగా కడపలోని యాదాల రంగమ్మ బాలికోన్నత పాఠశాలలో ఉచితంగా మహిళలు, పురుషులు, యువకులకు యోగ శిక్షణ ఇస్తున్నానన్నారు. యోగ నేర్చుకోవడం వల్ల శారీరక మానసిక ఉల్లాసానికి దోహదపడుతుందన్నారు. నేడు కంప్యూటర్ యుగంలో ప్రతి మనిషికి మానసిక ఆనందం కొరబడిందని తెలిపారు. యోగ ప్రతి మనిషికి మానసిక ఉత్సాహాన్ని ఇస్తుందన్నారు. సమాజంలో అనేక సమస్యలతో మనిషి సతమతమవుతుంటారని మనిషి ప్రశాంతంగా ఉండాలంటే యోగా ద్వారానే సాధ్యమవుతుందని చెప్పారు. ఎల్లవేళలా యోగ నేర్చుకునేందుకు ఆసక్తి గలవారు 988 5066814లో సంప్రదించవచ్చని తెలిపారు.

## యువత క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం

### సంక్రాంతి సంబరాలలో క్రికెట్ పోటీలు నిర్వహణ

### వెంకటసుబ్బన్న నారాయణమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆదర్శం



**కడప, మేజర్‌న్యూస్:** యువతరం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అదే సంపూర్ణ ఆరోగ్యానికి భరోసా అని పోతురాజు వెంకటసుబ్బన్న - నారాయణమ్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు భారతి, సుభాష్ బాబు, పురుషోత్తం, లోకేష్ తెలిపారు, సంక్రాంతి సంబరాల్లో భాగంగా మకర సంక్రాంతి రోజున సిద్ధవటం మండలం దిగువపేట అంబేద్కర్ నగర్‌లో పోతురాజు వెంకటసుబ్బన్న - నారాయణమ్మల జ్ఞాపకార్థంగా క్రికెట్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రికెట్ మైదానం కేవలం ఆటకు మాత్రమే కాకుండా జీవిత పాఠాలు నేర్పే వేదికగా నిలుస్తుందన్నారు, ప్రతిభతో పాటు పట్టుదల, క్రమశిక్షణ, జట్టు సమన్వయం ఉంటేనే విజయం సాధ్యమని పేర్కొన్నారు, తీవ్ర ఒత్తిడి, ప్రత్యర్థుల సవాళ్ల మధ్య కూడా వెనుకడుగు వేయకుండా ఆటగాళ్లు చూపిన ఆత్మవిశ్వాసం ప్రతి యువ క్రీడాకారుడికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు, ఈ పోటీల్లో ముఖ్యంగా జట్టు స్ఫూర్తి స్పష్టంగా కనిపించిందని, వ్యక్తిగత ప్రతిభ కంటే జట్టు విజయం ముఖ్యమని ఆటగాళ్లు నిరూపించారని తెలిపారు, ఓటమి భయాన్ని జయించి కష్టాన్ని సవాలుగా స్వీకరించిన తీరు ప్రశంసనీయమన్నారు, క్రికెట్ పోటీల్లో విజేతలుగా నిలిచిన టీంకు 'పోతురాజు విష్ణు భరత్ ట్రోఫీ' అందజేశారు, విజేత జట్టు సభ్యులకు మెడల్స్ ప్రదానం చేశారు, రానున్న రోజుల్లో ట్రస్ట్ తరఫున మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామని వారు తెలిపారు.

## టిడిపి కార్యకర్తలకు అండగా ఆర్థిక సహాయం

### డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలం లోని ఇబ్బందులు పడుతున్న తెలుగుదేశం కార్యకర్తలకు డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందించాడు. కలసపాడు లోని కొత్త కొట్టాలు కాలనీకి చెందిన టిడిపి కార్యకర్త షేక్ మహమ్మద్ గుండె సమస్య కారణంగా బైపాస్ సర్జరీ చికిత్స పొంది తన నివాసం లో విశ్రాంతి తీసుకుంటుండుగా 15,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాడు. కలసపాడులోని యాదవ కాలనీకి చెందిన శ్రీమతి లక్క గుర్రమ్మ అనారోగ్యంతో బాధప డుతున్న విషయం తెలిసి తన నివాసానికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని 15,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించాడు. దుగపాటి శ్రీనుకు 10,000 రూపాయలు, దుగపాటి వెంకటసుబ్బయ్యకు 10.000 రూపాయలు ఆర్థిక సహాయం అందించాడు. అక్క దేవతల దేవాలయానికి 10,000 రూపాయలు అందించాడు. కలసపాడు మండలంలోని ఆపదలో వున్న కార్యకర్తలు, ప్రజలను ఆదుకున్నందుకు సూర్య నారాయణ రెడ్డికి అందరు అభినందనలు తెలియజేసారు. ప్రజలను కష్ట కాలంలో ఆదుకునే నాయకుడు అండగా ఉండటం కార్యకర్తల అదృష్టమని ప్రజలు సంతోషం వ్యక్తం దశారు ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మండల అధ్యక్షుడు భైరవ ప్రసాద్, స్టేట్ రైతు విభాగ ప్రధాన కార్యదర్శి మున్నెల్లి రమణారెడ్డి, బద్వేల్ మాజీ పట్టణ అధ్యక్షుడు కొంకుల రాంబాబు, ఎక్స్ జెడ్పిటిసి జయరాం రెడ్డి జయరాం రెడ్డి, కలసపాడు మండల నాయకులు పామూరి బాలిరెడ్డి చంద్రగిరి ప్రహల్లాద రెడ్డి కల్లూరి దుగ్గిరెడ్డి మాజీ ఎంపీటీసీ కడియం రామసుబ్బయ్య దేవస్తాని వెంకటరెడ్డి కృష్ణారెడ్డి అన్ని గ్రామ పంచాయతీల టీడీపీ నాయకులు నాయకులు పాల్గొన్నారు.



## టి.కమ్మపల్లి హై స్కూల్ ను సందర్శించిన జిల్లా అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ గౌరీశంకర్ రావు



పుల్లంపేట, మేజర్‌న్యూస్ : పుల్లంపేట మండలం టి.కమ్మపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తిరుపతి జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ జిల్లా అధికారి గౌరీ శంకర్ రావు,డాక్టర్ రమేష్ ముమ్మినేని తో కలిసి పాఠశాలను సందర్శించి అక్కడ దెబ్బతిన్న ప్రహరీ గోడను చూసి వీలైనంత త్వరలో ప్రహరీ గోడ నిర్మాణం చేసేటట్లు కృషి చేస్తానని తెలియజేశారు.స్కూలు ఆవరణములో వున్న చెట్లు ఏపుగా పెరిగి ప్రమాదముగా ఉన్న కొమ్మలను కత్తిరించవలసిందిగా సూచిస్తూ,పాఠశాలకు సంబంధించి అవసరమైన పనులను హెడ్ మాస్టర్ ద్వారా ఒక నివేదికను పంపించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాపెర్ల.చంద్రశేఖర్ నాయుడు, బలగాల వెంకటేశ్వర ప్రసాద్, కాపెర్ల వెంకటనారాయణ నాయుడు,వెంకటసుబ్బయ్య నాయుడు,తేజేశ్వర్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రేపు వెలుగు సంస్థలో మూర్ఛవ్యాధికి ఉచిత వైద్యశిబిరం

**- సద్వినియోగం చేసుకోవాలని కార్యదర్శి ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి వెల్లడి**





మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థలో జనవరి 18వ తేదీన (ఆదివారం) ఉదయం 10 గంటలకు మూర్ఛవ్యాధికి ఉచిత వైద్యశిబిరం జరగనున్నదని వెలుగు సంస్థ కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి తెలిపారు.పేద,మధ్య తరగతి మూర్ఛ రోగుల కోసం జీబీఆర్ ఫౌండేషన్,బాపట్ల వారిచే మూర్ఛ వైద్యం శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.డాక్టర్ గోపాలం శివన్నారాయణ (న్యూరో) వారి ఆధ్వర్యంలో ఈ శిబిరం నడపబడుననని,కావున మూర్ఛ వ్యాధితో ఇబ్బంది పడుతున్న వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మూర్ఛ రోగులకు తీవ్రమైన మానసిక,ఆర్థిక,సాంఘిక కష్టాలు వస్తాయని,ఈ రోగుల సహాయార్థం జీబీఆర్ ఫౌండేషన్ 2001 జూన్ నుంచి ఈ వైద్య శిబిరాలు నిర్వహిస్తోందన్నారు. కోళ్లబైలు పంచాయతీ,అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థలో జనవరి 18వ తేదీన వెలుగు సెక్రటరీ ఎం ఉదయ్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జీబీఆర్ ఫౌండేషన్ విజయవాడ,డాక్టర్ శివన్నారాయణ వారు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు.ప్రతి మూర్ఛ వ్యాధి గ్రస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రోగులు శిబిరానికి వచ్చేటప్పుడు,మీ పాత రిపోర్ట్స్,వాడుతున్న మందుల అట్టలు తీసుకురావలెనని,ఇతర వివరాలకు 9440585285,7799225444 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## రైతు ప్రభుత్వం కూటమి ప్రభుత్వం



సిద్దవటం మేజర్ న్యూస్ : కనుమ పండుగతో రైతులు ఆనందోత్సవం రైతుకు భరోసా కల్పించే విధంగా రైతుల భూములకు పట్టాదారు పాసు, పుస్తకాలు మంజూరు చేయడంపై ప్రతి రైతు కనుమ పండగ ఆనందంగా జరుపుకుంటున్నారని రాష్ట్ర దూదేకుల సంక్షేమ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్, నాగూర్ వీరభద్రుడు తెలిపారు.మండలంలోని, మాధవరం గ్రామంలో తన నివాసంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ కనుమ పండుగ సందర్భంగా రైతులు ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకుంటున్నారని గత పాలనలో రైతుల పాస్ పుస్తకాలపై గత పాలకుల చిత్రం పెట్టి రైతులకు దగా చేశారని రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతి రైతు భూమికి హద్దులు ఏర్పాటు చేసి రైతు కుటుంబాలకు భరోసా కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రతిష్టాత్మంగా తీసుకొని పాసు పుస్తకాలు మంజూరు చేయడంపై రైతులు కనుమ పండుగ ఆనందంగా జరుపుకుంటున్నారని అన్నారు.

## ఏ.పీ.యన్.ఆర్.టి.యస్ సేవల గురించి తెలియజేస్తున్న డైరెక్టర్ అక్కిలి నాగేంద్రబాబు



పుల్లంపేట, మేజర్‌న్యూస్ : పుల్లంపేట మండలానికి చెందిన ప్రవాసాంధ్రులు సంక్రాంతి పండుగ సందర్భంగా తమ తమ ఇళ్లకు వచ్చిన సమయంలో, ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ ఏపీ.యన్.ఆర్.టి.యస్ అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించేందుకు పుల్లంపేట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు,పసుపులేటి సుబ్బయ్య ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఈ కార్యక్రమానికి ఏపీ.యన్.ఆర్.టి.యస్ డైరెక్టర్ ఆపరేషన్ అండ్ సర్వీసెస్ లో సేవలందిస్తున్న నాగేంద్ర బాబు అక్కిలి ని ఆహ్వానించగా ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొని ఏపీ.యన్.ఆర్.టి.యస్ ద్వారా ప్రవాసాంధ్రులకు అందిస్తున్న అన్ని సేవల గురించి వివరించారు. ఈసేవలు అన్నీ కూడా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో, మంత్రి శ్రీ నారా లోకేశ్ గారి మార్గదర్శనంలో, యన్.ఆర్.ఐమంత్రి శ్రీ కొండపల్లి శ్రీనివాస్ గారి సమన్వయంతో, గౌరవ ముఖ్యమంత్రి సలహాదారు మరియు ఏపీ.యన్.ఆర్.టి.యెస్ అధ్యక్షులు డా. రవికుమార్ వేమూరు గారి ప్రత్యేక చొరవతో అమలులోకి వచ్చిందని, ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వ ప్రత్యేక చొరవతో ప్రవాసాంధ్రుల కోసం ప్రారంభించిన టీ.టీ.డి దైవ దర్శన సౌకర్యం గురించి కూడా వివరించారు. ఈ దివ్య దర్శన భాగ్యాన్ని ప్రవాసాంధ్రులు వెబ్‌సైట్ https://apnrts.ap.gov.in ద్వారా గానీ,లేదా ఏపీ.యన్.ఆర్.టి.యెస్. హెల్ప్‌లైన్ నంబర్లు: 091 86323 40678 ఎ 091 85000 27678 ద్వారా పొందవచ్చని డైరెక్టర్ నాగేంద్ర బాబు అక్కిలి తన ప్రసంగంలో తెలిపారు. మండల అధ్యక్షులు చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని తెలుగు ప్రజలు ఎక్కడ ఉన్నా సుఖ సంతోషాలతో ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏపీ. ఎన్ ఆర్. టి.ఎస్.ను ఏర్పాటు చేసి తద్వారా ఇతర దేశాలలో తెలుగు ప్రజలు పడుతున్న కష్టాలను గుర్తించి వారికి సహాయపడడానికి పనిచేస్తున్నదని, కేవలం 599 రూపాయలకు 10 లక్షల రూపాయలు బీమా సౌకర్యం కల్పించారని,అక్కడ వీసా,పర్మిట్లుతో ఇబ్బంది పడుతున్న వారిని గుర్తించి అక్కడ నివాసం ఉండడానికి పని చేసుకోవడానికి సహాయం చేస్తున్నారని, ప్రవాసఆంధ్రులకు బీమా సౌకర్యము కల్పిస్తూ ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన వారికి 50 వేల రూపాయలు తక్షణ సహాయం అందజేస్తు, వారిని సొంత గృహాలకు చేర్చడానికి ఉచిత అంబులెన్స్ ను కూడా ఏర్పాటు చేశారని ఈ యొక్క సేవలో ప్రతి ఒక్క ప్రవాస ఆంధ్రులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రవాస ఆంధ్రులు మరియు,తెలుగుదేశం పార్టీ నాయకులు పసుపులేటి సుబ్బయ్య, కేశినేని నారాయణ నాయుడు,శరణం,రమేష్, వెంకటసుబ్బయ్య,బాయి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## నాడు బాలుడి వైద్యానికి ఎమ్మెల్యే రూ.లక్ష ఆర్థిక సాయం

## నేడు సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వచ్చిన బాలుడు

**- ద్వారకనాథ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు**



బి.కొత్తకోట,మేజర్ న్యూస్: తంబళ్లపల్లె నియోజకవర్గం,బి.కొత్తకోట నగర పంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ నందు నివాసముంటున్న ఆటో డ్రైవర్ షమీ కుమారుడు మహమ్మద్ అయాన్ (7) గత సంవత్సరం అక్టోబర్ 25న ప్రమాదవశాత్తు గోడపైనుండి పడి తీవ్ర గాయాలపాలయ్యాడు.ఈ ప్రమాదంలో విద్యార్థి కిడ్నీలకు ముప్పు ఏర్పడింది.దీంతో చిన్నారికి శస్త్ర చికిత్స చేయాలని వైద్యులు సూచించారు.శస్త్ర చికిత్సకు రూ.పది లక్షల వరకు ఖర్చు అవుతున్న నేపథ్యంలో చిన్నారి తల్లిదండ్రులు దాతలను ఆశ్రయించారు.ఈ విషయాన్ని స్థానిక వైసీపీ నాయకులు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి దృష్టికి వెళ్లగా చిన్నారి శస్త్ర చికిత్స కోసం రూ.లక్ష మాజీ ఎంపీపీ ఖలీల్ అహ్మద్ చేతుల మీదుగా ఆ నగదును బాలుడి కుటుంబ సభ్యులకు అందజేసిన విషయం తెలిసిందే.బాలుడు చికిత్స చేసుకొని కోల్నా,సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వచ్చాడు.దీనికి కృతజ్ఞతగా బాలుడు తల్లితండ్రులు ఎమ్మెల్యేని సత్కరించారు.ఈ సందర్భంగా బాలుడు తండ్రి షమీ మాట్లాడుతూ బాలుడు వైద్య ఖర్చులు డబ్బు ఆరోగ్యశ్రీ సీఎం రిలీఫ్ ఫండ్ కింద వస్తుందని ఉన్నతాధికారులు చెప్పారన్నారు.ఆ లోపల బాలుడు శస్త్రచికిత్సలకు సొంత డబ్బు వెచ్చించుకోవాలని తెలపడంతో ఉన్న ఒక్క ఇల్లును కూడా అమ్మి వేసి బాలుడికి చికిత్స చేయించామని నిలువ నీడ కూడా లేదని ఎమ్మెల్యేకి తెలిపారు.తక్షణ స్పందించిన ఎమ్మెల్యే ఇంటి స్థలం మంజూరుకు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఖలీల్ అహ్మద్, మాజీ ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ కంచి కళ్యాణ్ కుమార్ రెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు ప్రదీప్ రెడ్డి, టౌన్ కన్వీనర్ సి.ఆర్.చిన్నికృష్ణ, ఎంపీటీసీ నాగార్జున రెడ్డి, జీవి రామకృష్ణ, మరియు ఎస్ఎస్ ఫయాజ్,కో – ఆప్షన్ నాసర్,మాజీ సచివాలయం కన్వీనర్ గుమ్మడికాయల చాంద్ బాషా, తరుణ్ రెడ్డి, సాయి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పంతగాని ఇంట కనువిందు భోజనం అంట

**ప్రముఖులకు కొసరి వడ్డించిన పంతగాని దంపతులు ముఖ్య అతిథులుగా జర్నలిస్టులు ప్రజాప్రతినిధులు**



చిట్వేలి మేజర్ న్యూస్ : కనువిందు సంక్రాంతి ఆంధ్రప్రదేశ్ ,రాష్ట్రతెలుగు ప్రజలకి భోగీ, సంక్రాంతి, కనుమ, సొంత గ్రామం నుండి తెలియజేయడం చాలా ఆనందాన్ని కలిగించిందని. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్, దంపతులు అన్నారు. కనుమ పండుగ సందర్భంగా పెద్దలను స్మరించుకునే కార్యక్రమాన్ని చిట్వేలి మండల పరిధిలోని నాగవరం, గ్రామంలో పంతగాని నరసింహ ప్రసాద్, స్వగృహంలో ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఖాది మరియు గ్రామీణ పరిశ్రమల శాఖ చైర్మన్ కేకే చౌదరి, వారి మిత్ర బృందంతో అక్కడికి చేరుకున్నారు. ముందుగా రైల్వే కోడూరు, నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా, జర్నలిస్టులు అందరిని పంతగాని కుటుంబం ఆహ్వానించింది. అక్కడికి విచ్చేసిన ప్రతి జర్నలిస్టుకు సాగర స్వాగతం పలకడంతో పాటు దగ్గరుండి కొసరి కొసరి నరసింహ ప్రసాద్, దంపతులు వడ్డించారు. వచ్చిన జర్నలిస్టులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. జర్నలిస్టుల క్షేమాలను పంతగాని నరసింహ ప్రసాద్, అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబంలోనూ బాధ్యత గల పెద్ద ఒక్కరు ఉంటారని అటువంటి వారిని స్మరించుకోవడం మనకు భగవంతుడు ఇచ్చిన వరం అన్నారు. పెద్దలను స్మరించుకుంటూ కుటుంబమంతా ఆనందంగా పదిమందికి మన అనుకున్న వారికి మంచిగా పలకరింపు రుచికరమైన భోజనం అందించే అదృష్టం ఆ భగవంతుడు నాకు ఇచ్చాడని ఆనందాన్ని వ్యక్తం చేశాడు. రాష్ట్ర ప్రజలందరూ మూడు రోజుల పండుగ ఆనందాన్ని ప్రతి కుటుంబంలో ఆ భగవంతుడు ప్రసాదించాలని మనసారా కోరుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. పాడి పంటలతో రైతు కలకలలాడాలని రైతు ఇంత సిరులు పండాలని ఆ దేవదేవుని ఆశీస్సులు ప్రతి రైతుపై ఉండాలని ఆయన కోరారు. బంధుమిత్రులతో సన్నిహితులతో ప్రజలతో మమేకమై ఈ ఆనందాన్ని పంచుకున్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేస్తున్నాను అన్నారు. ప్రతి కుటుంబంలోనూ ఆనందాన్ని ఆ భగవంతుని ప్రసాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంతగాని నరసింహ ప్రసాద్ ,కుటుంబ సభ్యులు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వేమన సేవాసమితి ఆధ్వర్యంలో పోటీలు

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: వేమన సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక అనిబిసెంట్ పురపాలక ఉన్నత పాఠశాల ఆవరణలోని గ్రంథాలయంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించనున్నామని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మురికూటి సూర్య నారాయణ రెడ్డి,గజ్జల వెంకటేశ్వర రెడ్డి, కోశాధికారి జిఅబశ్రీశ్రీ.యన్.సాయికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 9,10 తరగతుల వారికి వేమన చిత్రలేఖనం; 6,7,8 తరగతుల వారికి రెండు వేమన పద్యాలు రాగ యుక్తంగా చెప్పి తాత్పర్యాన్ని వివరించాలని, విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని వివరించారు.

# శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి వారి గ్రామోత్సవం



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: స్థానిక రామేశ్వరం లోని రాజరాజేశ్వరి సమేత శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఉదయం స్వామి వారికి పంచామృతాభిషేకం, అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిగాయి. శుక్రవారం కనుమ సందర్భంగా ఉదయం 9 గంటలకు గోమాత పూజా కార్యక్రమాలు, సాయంత్రం ఆర్టీపిపి రోడ్డు పెన్నా నదీ తీరంలో పార్వేట మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని గాలిపటాలు ఎగురవేశారు. ఈ కార్యక్రమం పాలకమండలి సభ్యులు మరియు దేవస్థానం బ్రహ్మోత్సవ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించారు.

# దేశ సేవలో ఆర్ఎస్ఎస్ పాత్ర గొప్పది

### - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్



వేంపల్లె మేజర్న్యూస్: దేశ సేవలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) పాత్ర ఎంతో గొప్పదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆర్ఎస్ఎస్ ముద్రించిన పంచ పరివర్తన పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా ఏ విపత్తు జరిగిన ప్రచారానికి నోచుకోకుండా సేవ చేసేందుకు ఆర్ఎస్ఎస్ ముందుంటుందని వెల్లడించారు. ఆ సంస్థ స్థాపించి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశంలోని హిందువులని సంఘటితం చేస్తూ 84 వేల చోట్ల హిందూ సమ్మేళనాలను విజయవంతం చేయడం జరిగిందన్నారు.

# వైసీపీ సత్తా ఏమిటో చూపిస్తాం

### వైసీపీ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అక్షయ పాత్ర లాంటిదని, నాయకులు వెళ్లి పోతున్నా, మళ్లీ పుడుతూనే ఉంటారని వైయస్సార్సిపి పులివెందుల నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు వి. రామ్ లక్ష్మణ్ రెడ్డి తొండూరు మండల వైసిపి సోషల్ మీడియా ఇన్చార్జి కంచర్ల ఆది కేశవరెడ్డి లు అన్నారు. పులివెందుల వైసీపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎంత మంది నాయకులు పార్టీ మారినా పార్టీకి ఎలాంటి నష్టం ఉండదని, మళ్లీ కొత్తగా నేతలు ఆవిర్భవిస్తుంటారని, అది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రత్యేకత అని తెలిపారు.ప్రభుత్వ అసమర్థ విధానాలను ఎండగడుతూనే పార్టీ సంస్థాగత బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు వైయస్ జగన్మోహన్ రెడ్డి ,కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవి రెడ్డి శివ శంకర్ రెడ్డి అధినాయకత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.

# లింగాల ఎస్సీ కాలనీలో సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి (ఎస్సీ ఎస్ ఆర్) ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు



**లింగాల మేజర్ న్యూస్:** స్థానిక లింగాల గ్రామంలోని ఎస్సీ కాలనీలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా మకర సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలతో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ( ఎస్సీ ఎస్ ఆర్) ఆధ్వర్యంలో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మన ఊరి గాలి, మన పొలం వాసన, మన మట్టిలోని మాధుర్యాన్ని ముగ్గులతో అలంకరించిన ముంగిటల్లో చూడటమే నిజమైన సంక్రాంతి. మన పెద్దలను తలుచుకుంటూ, మన మూలాలను గుర్తు చేసుకుంటూ ఈ పండుగను మనసారా జరుపుకోవాలి అని ఆయన అన్నారు. ఈ ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతిగా -- స్రవంతి రెండవ బహుమతి -- మహేశ్వరి, మూడవ బహుమతి -- జయలక్ష్మి గెలుపొందారు. గెలుపొందిన మహిళలకు నగదు బహుమతులు మరియు చీరలను సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వారి సతీమణి లక్ష్మీనారాయణమ్మ దంపతులు చేతుల మీదుగా బహుమతులు మరియు శారీలు,అందజేశారు. అనంతరం ( ఎస్సీ ఎస్ ఆర్) మరియు అగ్రహారం రవి అధ్యక్షతన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీఎం, ఆంజనేయులు శివశంకర్ రెడ్డి, రాజా, వెంకటేశ్వర్ రెడ్డి, గోపాల్, హేమంత్, రాములయ్య, గణేష్ మహిళలు పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బెస్తవారిపల్లెలో కుర్లివెంకటేశు స్మారకార్థం దివ్యాంగులకు గృహోపకరణాలు పంపిణీ

### మానవీయ చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం - ఎయిడెడ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ కుర్లి చలపతి



పులివెందుల మేజర్ న్యూస్: దేశంలో గ్రామీణ ప్రాంతాలలో వైద్యసౌకర్యాలు మెరుగుపడాలని, గ్రామాలలో జీవిస్తున్న నిరుపేదలు కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లి వైద్యం చేయించుకొనే పరిస్థితులు ఉండవు కనుక గ్రామీణ ప్రాంతాలకే వైద్యసేవలు తరలిరావాలని, ఆసదుద్దేశంతోనే, వేముల మండలం బెస్తవారిపల్లె గ్రామానికి చెందిన రిటైర్డ్ తహసిల్దార్ స్వర్గీయ కుర్లివెంకటేశు 34వ వర్థంతి సందర్భంగా, వారి కుమారులు మానవీయ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా, ప్రతి ఏడాది, సంక్రాంతి పర్వదిన సందర్భంగా, బెస్తవారిపల్లె కుర్లివెంకటేష్ ధర్మ సత్రంలో గత 25 సంవత్సరాలుగా నిరంతరాయంగా ఉచిత మెడికల్ వైద్యశిబిరాన్ని ఏర్పాటుచేస్తూ, మండలపరిధిలోని వ్యాధిగ్రస్తులకు ప్రాథమికవైద్యపరీక్షలు చికిత్సలు, ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నారని, అదేవిధంగా ఈఏడాది మానవీయ చారిటబుల్ ట్రస్ట్ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను పురస్కరించుకుని అవయవాలులేని వికలాంగులకు గృహోపకరణాలు అందిస్తూ, తమవంతు చేయూతనందిస్తున్నారని, వారిసేవాస్ఫూర్తి అందరికీ ఆదర్శమని వేముల కుర్లి ఓబయ్య ఎయిడెడ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ కుర్లిచలపతి పేర్కొన్నారు. విశ్రాంత తహసిల్దార్ కుర్లివెంకటేశు 34వ వర్థంతి సందర్భంగా ఆయన కుమారులు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రార్ డాక్టర్ కుర్లిశంకర్, అనంతపురం నర్సింగ్ కళాశాలల కరస్పాండెంట్ కుర్లి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్యశిబిరాన్ని, చలపతి తదితరులు ప్రారంభించారు. అనంతరం కుర్లి కుటుంబ సభ్యులు 50 మంది దివ్యాంగులకు గృహ పకరణాలైన ప్రెషర్ కుక్కర్లు వితరణగా పంపిణీ చేశారు. అనంతరం వైద్యపరీక్షలు నిర్వహించి, రోగులకు ఉచితంగా మందులు అందజేశారు.

అంతకుమునుపు దివంగత కుర్లివెంకటేశు సతీమణి కుర్లి కృష్ణవేణమ్మను వారి కుటుంబసభ్యులు, దివ్యాంగులు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. గత రెండుదశాబ్దాలకు పైగా సొంత ఊరిని, జన్మభూమిని మర్చిపోకుండా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తూ, గ్రామీణ వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ శంకర్ కుటుంబసభ్యులను గ్రామస్తులు అభినందించారు. తదనంతరం దివ్యాంగులు, గ్రామస్తులకు అన్నదానం నిర్వహించారు. ఈవైద్యశిబిరంలో దాదాపు 200 మందికి పైగా రోగులు వైద్యచికిత్సలు పొందారు. ఈకార్యక్రమంలో కుర్లి కుటుంబసభ్యులు చలపతి, సావిత్రమ్మ డాక్టర్ శంకర్, ప్రముఖ కంటి వైద్యనిపుణురాలు డాక్టర్ విజయలక్ష్మి, సతీష్ కుమార్, రేవంత్ యాదవ్, డాక్టర్ వెంకటేష్ యాదవ్, డాక్టర్ ఇరికిరెడ్డి అభిలాష్ రెడ్డి, జనార్ధన్, వికలాంగుల సంఘం నాయకులు చాగలేటి భాస్కర్, శివరామిరెడ్డి, వెంకటసుబ్బయ్య, సునీల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సమయస్ఫూర్తి, ధైర్యంతో ఓ ప్రాణాన్ని కాపాడిన వైద్య విద్యార్థి

### - అవసరమైన వేళ ముందుకు రావడమే నిజమైన సేవ

### - స్థానికులు, పలువురు ప్రశంస



వేంపల్లె మేజర్ న్యూస్: ఓ వైద్య విద్యార్థి సమయస్ఫూర్తి, ధైర్యంతో ఓ ప్రాణాన్ని కాపాడిన సంఘటనపై అందరి ప్రశంసలు పొందుతోంది. వివరాల్లోకి వెళితే స్థానిక వైద్యుడు ఖలీల్ బాషా కుమారుడు మహమ్మద్ సోహెబ్ ఏలూరు మెడికల్ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. సంక్రాంతి సెలవుల్లో స్వగ్రామమైన తన ఇంటికి వచ్చాడు. అలాగే తిరుపతికీ చెందిన సాఫ్ట్ వేర్ ఉద్యోగి మణికంఠ తన కుటుంబ సభ్యులతో కలిసి స్థానిక సాయి నగర్ ప్రాంతంలో నివాసముంటున్న రాంప్రసాద్ ఇంటికి వచ్చారు. పండుగను సంతోషంగా జరుపుకునే క్రమంలో రాంప్రసాద్ ఇంటి మిద్దెపై గాలిపటం ఎగురవేయగా, గాలిపటం దారం ఇంటి సమీపంలోని విద్యుత్ తీగలపై పడింది. తీగలపై నుంచి గాలిపటం తీసే క్రమంలో మణికంఠకు విద్యుత్ షాక్ తగలగడంతో ఒక్కసారిగా కిందపడ్డాడు. ఆ ఇంటి పక్కనే ఉన్న వైద్య విద్యార్థి మహమ్మద్ సోహెబ్ కి ఈ విషయం తెలిసింది. సాఫ్ట్ వేర్ ఉద్యోగి మణికంఠ ప్రాణాలను కాపాడేందుకు సమీపంలోని సురక్షితమైన ప్రాంతానికి తరలించి, తన వైద్య విద్యలో నేర్చుకున్న సిపిఆర్ చికిత్స పరిజ్ఞానం, సమయస్ఫూర్తి స్ఫూర్తితో ఆ ఉద్యోగి ప్రాణాలకీ ముప్పు లేకుండా కాపాడడం జరిగింది. వెంటనే వైద్య చికిత్స కోసం ఆ ఉద్యోగిని కడపకు తరలించారు. విద్యుత్ షాక్ తగిలి గాలిలో కలిసిపోతున్న ప్రాణాలను కాపాడిన ఆ వైద్య విధ్యార్థి, వైద్య వృత్తికి వన్నె తెచ్చారని, స్థానిక ప్రజలు, విద్యుత్ శాఖ అధికారులు, పలువురు ప్రశంసించారు. విలువైన క్షణాల్లోనే స్పందించి, సమాజానికి అవసరమైన వేళ ముందుకు రావడమే నిజమైన సేవ అంటూ ప్రశంసలు కురిపించారు. ఇలాంటి సంఘటనలు యువతలో బాధ్యత, పౌర స్పృహను మరింత బలపరుస్తాయని భావించారు.

# దువ్వూరు మండలంలో ఘనంగా పారువేట ఉత్సవాలు





దువ్వూరు, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలు సాంస్కృతిక కార్యక్రమాల సంబరాలతో సంక్రాంతిని ఘనంగా జరుపుకున్నారు. మూడు రోజులు మహిళా కోలాటాలు చెక్కభజనలు,ఆటపాటలతో సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రమైన దువ్వూరులో ఆలయ అర్చకులు సురేంద్ర శర్మ, నరసింహయ్య ఆధ్వర్యంలో, అలాగే గొల్లపల్లె , చల్లబసాయి పల్లె గ్రామాలలో పారువేట మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. పాత దువ్వూరు లోని కోదండరామ స్వామి దేవస్థానం నుండి ప్రత్యేక రథంలో దువ్వూరు పురవీధుల గుండా మీదుగా పుల్లారెడ్డిపేట గ్రామంలోని శ్రీ లక్ష్మీ శ్రీనివాస డిగ్రీ కళాశాల మైదానంలో భక్తుల మధ్య పారువేట ఉత్సవం నిర్వహించారు. అలాగే గొల్లపల్లె, చల్లబ సాయి పల్లె గ్రామాలలో ఆయా దేవస్థానంల కమిటీ మెంబర్ల ఆధ్వర్యంలో పారువేట మహోత్సవాలు నిర్వహించారు. ఈ పారువేట కార్యక్రమాలలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు

## ఊటుకూరు ప్రీమియర్ లీగ్ విజేత అశోక్ లెవెన్స్

### - విజేతలకు బహుమతులు అందజేసిన పెడకాల సుధాకర్



**రాజంపేట రూరల్ మేజర్‌న్యూస్ :** రాజంపేట మండలం ఊటుకూరు గ్రామంలో సంక్రాంతి ని పురస్కరించుకొని గత వారం రోజులుగా జరుగుతున్న ఊటుకూరు అంకాలమ్మ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు శుక్రవారం ఫైనల్స్ కు చేరాయి. ఈ ఫైనాన్స్ లో అశోక్ లెవెన్స్ వర్సెస్ విజయ్ లెవన్స్ జట్లు తలపడగా 10 ఓవర్లకు గాను విజయ్ లెవన్స్ జట్టు 54 పరుగులు తీసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన అశోక్ లెవెన్స్ జట్టు 8 ఓవర్లలో 55 పరుగులు తీసి విజయం సాధించింది. దీంతో అశోక్ లెవెన్స్ జట్టుకు పెడకాల సుధాకర్ చేతుల మీదుగా పదివేల రూపాయలు నగదు బహుమతిని, ట్రోఫీని అందజేశారు. అలాగే రన్నర్ గా నిలిచిన విజయ లెవెన్స్ జట్టుకు బాబు చేతుల మీదుగా మూడు వేల రూపాయలు నగదు బహుమతిని అందజేశారు. ఈ పోటీలను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వారం రోజులుగా జరుగుతున్న క్రికెట్ పోటీలలో టీంలు నువ్వా నేనా అన్న రీతిలో తలబడుతూ ఎంతో ఉత్సాహభరితంగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో ఊటుకూరు యువత,ప్రజలు పాల్గొన్నారు

## ఏ.పి.జి.వై.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ



**కేవీ పల్లి మేజర్ న్యూస్:** కె.వి పల్లి మండలం కంబిరెడ్డి గారి పల్లెలోని పేద గిరిజనులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని కాలనీలో నివసిస్తున్న నిరుపేద గిరిజన కుటుంబాలకు అవసరమైన దుప్పట్లను అందజేశారు. ఈ దుప్పట్ల పంపిణీ కార్యక్రమానికి ఏ.పి.జి.వై.ఎస్.ఎస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తిరుమలశెట్టి రమణ ఆర్థిక సహకారం అందించడంతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించగలిగామని నిర్వాహకులు తెలిపారు. కాలనీలోని అనేక మంది పేద గిరిజనులు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందారు. పై కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏ.పి.జి.వై.ఎస్.ఎస్ నాయకుడు పులి శ్రీనివాసులు మాట్లాడుతూ, సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. ముఖ్యంగా గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వారికి అవసరమైన సహాయాన్ని అందించడమే తమ సంఘం లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏ.పి.జి.వై.ఎస్.ఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జానం గంగిరెడ్డి, జిల్లా అధ్యక్షులు కిల్లా విజయ్ కుమార్, తిరుపతి శివకుమార్, సుశీలరమణ, తదితర నాయకులతో పాటు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దుప్పట్లు అందుకున్న గిరిజనులు సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సేవా కార్యక్రమం గ్రామంలో మంచి స్పందన పొందింది.

## 2029లో జగన్మోహన్ రెడ్డి సీఎం చేయడానికి కష్టపడి పని చేయండి



**పులివెందుల మేజర్ న్యూస్:** 2029లో జరిగే సార్వత్ర ఎన్నికలలో రెండవసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడానికి వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేసి ఆయన ప్రభుత్వ ఆయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. పులివెందుల లో జరిగే వివాహ వేడుకలకు ఆయన శుక్రవారం పులివెందులకు వచ్చారు ఈ సందర్భంగా ఆయనను మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పట్టణ అధ్యక్షులు హాల్ గంగాధర్ రెడ్డి ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ రంగనాథ స్వామి ఆలయ చైర్మన్ సుధాకర్ రెడ్డి రాష్ట్ర నూర్ భాషా సంఘం కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు ఓతురు రసూల్ ఆయనను కలిసి ఘనంగా సన్మానించారు అనంతరం రాజకీయ అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో చంద్రమౌళి నూరుల్లా వెంక రెడ్డి జగన్ రెడ్డి శ్రీరాములు షబ్బీర్ నూరుల్లా తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా ముగిసిన సంక్రాంతి సంబరాలు

**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరు నియోజకవర్గంలో సంక్రాంతి పండుగ అత్యంత వైభవంగా జరిగింది. ఈనెల 13వ తేదీ అబశ్రీశ్రీ భోగి 14 మకర సంక్రాంతి 15,16 కనుమ పండుగ జరిగింది. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ ను గ్రామీణ ప్రాంతాలలో జరుపుకున్నారు. దూర ప్రాంతాలలో ఉన్నటువంటి ఉద్యోగులు రెండు రోజులకు మునుపే వారి వారి సొంత గ్రామాల కు చేరుకున్నారు. ఐదు రోజులు గ్రామాలలో వారి వారి కుటుంబాలతో కలిసి సంతోషంగా ఉంటూ బంధువులను ఆప్తులను పలకరించి తమ ఆప్యాయతను పంచుకున్నారు. ప్రతి ఒక్కరు కొత్త బట్టలు ధరించి పల్లె రుచులను రుచి చూశారు. ఈ పండుగకు మూల ఆధారమైన పశువులను చెరువులు కుంటల వద్దకు తీసుకువెళ్లి పశువులను నీళ్ళతో స్నానాలు చేయించి కొమ్ములను అకర్షణీయంగా తయారుచేసి వాటికి రంగు వేసి, పూలతో అలంకరించి బెలూన్లతో అలంకరించి డప్పులు వాయిద్యాలతో చిట్లకుప్ప (కాటమరాజు) వద్దకు తీసుకెళ్లి సాయంత్రం 6 గంటలకు చిట్లకుప్పను నిప్పు పెట్టారు. నిప్పు పెట్టడంతో శూన్యమాసం పోయిందని భావిస్తారు. పశువులకు తాము వండిన తీపి అన్నమును తినిపించారు. ఈ ఐదు



రోజులు ఇండ్ల ముందర రంగురంగుల ముగ్గులు వేసి గుమ్మడి పువ్వులతో పేడ గొబ్బెమ్మలో అలంకరించారు. ప్రతి గ్రామములో కోడి పందాలు కూడా నిర్వహించారు. తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలు కనిపించాయి. కోడి పందాలు ప్రతి గ్రామంలో కోడి పందాలు జోరుగా సాగాయి. హరిదాసులకు అబశ్రీశ్రీ తగిన పారితోషకాలు ఇచ్చుకున్నారు. మరో రెండు రోజులు గ్రామాలలోని ఉంటూ ఆదివారం ఉద్యోగరీత్యా బయలుదేరినున్నారు .

## ఎస్టీ కాలనీలో ఏ.పి.జి.వై.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ



**కె.వి పల్లి మేజర్ న్యూస్ :** కె.వి పల్లి మండలం కంబిరెడ్డిగారిపల్లి ఎస్టీ కాలనీలో శుక్రవారం ఏ.పి.జి.వై.ఎస్.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పేద గిరిజనులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని కాలనీలో నివసిస్తున్న నిరుపేద గిరిజన కుటుంబాలకు అవసరమైన దుప్పట్లను అందజేశారు.ఈ దుప్పట్ల పంపిణీ కార్యక్రమానికి ఏ.పి.జి.వై.ఎస్.ఎస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తిరుమలశెట్టి రమణ ఆర్థిక సహకారం అందించడంతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించగలిగామని నిర్వాహకులు తెలిపారు. కాలనీలోని అనేక మంది పేద గిరిజనులు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏ.పి.జి.వై.ఎస్.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులు మాట్లాడుతూ, సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. ముఖ్యంగా గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వారికి అవసరమైన సహాయాన్ని అందించడమే తమ సంఘం లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.జి.వై.ఎస్.ఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జానం గంగిరెడ్డి, జిల్లా అధ్యక్షులు కిల్లా విజయ్ కుమార్, తిరుపతి శివకుమార్, సుశీలరమణ, తదితర నాయకులతో పాటు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దుప్పట్లు అందుకున్న గిరిజనులు సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వివాహ వేడుకల్లో తులసిరెడ్డి

### - నూతన వధూవరులకు ఆశీర్వాదం



**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక దేవళం వీధికి చెందిన టైలర్ సయ్యద్ గౌస్ కుమారుడు మహమ్మద్ గౌస్ వివాహ వేడుకల్లో ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి పాల్గొన్నారు. శుక్రవారం స్థానిక ఉర్దూ ఘర్ షాదీఖానలో ఆ వివాహ వేడకులు ఘనంగా జరిగాయి. తులసిరెడ్డితో పాటు వైసిపి యువనేత రోషన్ నాగిరెడ్డి, సీనియర్ నాయకుడు రామచంద్రారెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే తులసిరెడ్డి మాట్లాడుతూ మానవ సంబంధాల్లో భార్య భర్త లది అతి ముఖ్యమైన, పవిత్రమైన సంబంధమని, ఆ బంధాన్ని వివాహ చట్టబద్ధత, సామాజిక భద్రత కల్పిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమర్నాథరెడ్డి, ఉత్తన్న, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఎస్ఆర్టీసీ అభివృద్ధికి బాటలు వేస్తున్న అధికారి రాము

### - ఆర్టీసీ 1,2 డిపోల ఈయు గౌరవాధ్యక్షులు నాగూర్ వలి ప్రశంసలు

### - యూనియన్ నాయకులు,కార్మికుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ఉమ్మడి అన్నమయ్య,చిత్తూరు జిల్లాలలో ఏపీఎస్ఆర్టీసీ అభివృద్ధికి ప్రజా రవాణా అధికారి పడగండ్ల రాము బాటలు వేస్తున్నారని మదనపల్లె ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) పేర్కొన్నారు.శుక్రవారం యూనియన్ నాయకులు,కార్మికుల సమక్షంలో రాము జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు నాగూర్ వలి హాజరై శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ ఏపీఎస్ఆర్టీసీ సంస్థ అభివృద్ధికి కార్మికుల,శ్రేయస్సుకు అధికారి రాము అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు.సంస్థను సంక్షోభం నుండి లాభాల బాటలో నడిపిస్తున్నారని కొనియాడారు.ఆయన సారధ్యంలో ఆర్టీసీ మరింత పురోగతి సాధించాలని ఆకాంక్షించారు.ఆర్టీసీ కార్మికుల శ్రేయస్సు కోసం నిర్విరామ కృషి చేస్తున్న రాము ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,ఉద్యోగరీత్యా మరింత ఉన్నత స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా లైసన్ ఆఫీసర్ సునీల్ కుమార్,ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఆవుల ప్రభాకర్ యాదవ్,ఉమ్మడి జిల్లాల నాయకులు ఆనంద్ బాబు,మురళి,సుబ్రహ్మణ్యం,రమేష్,పూల శ్రీనివాస్,మల్లికార్జున,అమీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సీఐ విశ్వనాథరెడ్డి



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్ :** నేటి దినపత్రిక సూర్య 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను సీఐ విశ్వనాథరెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైందని అన్నారు. సమాజానికి, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రజల సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సూర్య దినపత్రిక విశేష కృషి చేస్తుందని ప్రశంసించారు. ప్రజలందరి ఆదరాభిమానాలతో పత్రికా రంగంలో నూతన ఒరవడితో విశ్వసనీయమైన సమాచారాన్ని అందించే పత్రికల్లో నేటి సూర్య దినపత్రిక ఒకటి అని అన్నారు. నిష్పక్షపాతమైన వార్తలతో ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న సూర్య దినపత్రిక భవిష్యత్తులో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నేటి సూర్య దినపత్రిక విలేకరి లక్ష్మీనారాయణ, విలేకరులు వల్లెపు శ్రీనివాసులు, బాలాంజనేయరెడ్డి, హబీబ్, నారాయణ, శ్రీను, జయంత్ లు పాల్గొన్నారు.

# పెదనపాడులో తిరుపతి ఎంపీ



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** తిరుపతి ఎంపీ డాక్టరు గురుమూర్తి శుక్రవారం మండల పరిధిలోని పెదనపాడు గ్రామాన్ని సందర్శించారు. సర్పంచ్ సాంబశివారెడ్డి ఇంట్లో ఆయన వైఎస్ఆర్సిపి శ్రేణులతో భేటీ అయ్యారు. ఈ దారిన బంధువుల ఇంటికి వెళుతున్న ఎంపీ గురు మూర్తి ని సర్పంచ్ సాంబశివారెడ్డి, జడ్పిటిసి తమ్మి శెట్టి బాలయ్య లు ఆహ్వానించారు. జడ్పిటిసి సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య తో ప్రస్తుత రాజకీయాల పరిస్థితుల గురించి చర్చించుకున్నారు. అనంతరం ఎంపీని వైఎస్ఆర్సిపి శ్రేణులు శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు బోరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, షేక్ సత్తార్, నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కలసపాడులో బగ్గుమన్న టిడిపి వర్గ పోరు

## వివాదాస్పదంగా మారిన బండలాగుడు పోటీలు





**కలసపాడు, మేజర్‌న్యూస్:** బద్వేల్ నియోజకవర్గం కలసపాడులో టిడిపి నేతల మధ్య ఆధిపత్యం ఎలా ఉందో ఏమో కానీ వారి అనుచరులు మాత్రం ఆ హీటును కొనసాగిస్తున్నారు. కలసపాడు మండల కేంద్రంలోని శ్రీ అంకాలమ్మ ఆలయం లో గురువారం జరిగిన బండలాగుడు పోటీలు వివాదాస్పదంగా మారాయి. ఈ పోటీలకు మొదటి బహుమతి డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి రూ. 40వేలు ప్రకటించారు. ప్లెక్సీలో ఆయన పేరు లేకుండా మిగిలిన దాతల పేర్లు ఉండటంతో ఆయన వర్గీయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతలోనే సూర్యనారాయణ రెడ్డి బండలాగుడు పోటీల వద్దకు చేరుకోవడంతో రితీష్ రెడ్డి మరియు రంతు వర్గీయులు బండలాగుడు పోటీలను నిలిపివేయాలని పట్టు పట్టారు. దీంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. ఘటన స్థలానికి పోరుమామిళ్ల సిఐ హేమ సుందర్ రావు, ఎస్సై సుభాన్ చేరుకొని ఇరువర్గాలను చెదరగొట్టారు. వీరి మధ్య ఉన్న వర్గ పోరును బహిర్గతం చేసేలా ఒకరి ఫోటో లేకుండా ఇంకొకరు ప్లెక్సీలు ఏర్పాటు చేశారు. దీన్ని బట్టి చూస్తే రెండు వర్గాల మధ్య వివాదాలు తారాస్థాయికి చేరుకునేలా కనిపిస్తున్నాయి. ఎట్టకేలకు సూర్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా బండలాగు పోటీలు ప్రారంభించారు ఈ ఘటనలపై టిడిపి అధిష్టానం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాల్సిందే. ఈ కార్యక్రమంలో మండల పామూరి బాలిరెడ్డి చంద్రగిరి ప్రహల్లాద రెడ్డి కల్లూరి దుగ్గిరెడ్డి కొలసపాడు మాజీ ఎంపీటీసీ కడియం రామసుబ్బయ్య నాగేశ్వరరావు కృష్ణారెడ్డి దేవసాని వెంకటరెడ్డి జిలాని కృష్ణారెడ్డి శివరామిరెడ్డి ముత్యాల చంద్రశేఖర్ రెడ్డి జిల్లెల్ల రామాంజనేయులు నాగేంద్ర కొండయ్య కానే వెంకటేష్ ఓ రమేష్ టీ నరసయ్య వై అనిల్ వై కళ్యాణ్ మండల కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రీమియర్ లీగ్ విజేతగా జై శ్రీరామ్ టీం

## విజేత టీంకు ట్రోఫీ, నగదు బహుమతి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** సంక్రాంతి సంబరాల్లో భాగంగా గత ఐదు రోజులుగా నిర్వహించిన కెకె తేజ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో ఇడుపులపాయకు చెందిన జైశ్రీరామ్ టీం విజేతగా నిలిచింది. శుక్రవారం ఆఖరి రోజు సందర్భంగా ఫైనల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో వీరన్నగట్టుపల్లి గ్రామానికి చెందిన రైజింగ్ లెవెన్ టీం, ఇడుపులపాయకు చెందిన జైశ్రీరామ్ టీంలు తలపడ్డాయి. ఈ పోటీలో ఇడుపులపాయ జైశ్రీరామ్ టీం గెలుపొంది ఫైనల్ విజేతగా నిలిచింది. గెలుపొందిన టీం విజేతలకు ట్రోఫీ తో పాటు రూ. 8 వేలు నగదు అందజేశారు. అలాగే రన్నరప్ టీం వీరన్నగట్టుపల్లి రైజింగ్ లెవెన్ టీంకు రూ. 4 వేలు నగదును ప్రకటించారు. అంతేకాకుండా బెస్ట్ బ్యాటర్ గా షేక్ మహమ్మద్, బెస్ట్ బౌలర్ గా చిలంకూరు పవన్ లను ప్రకటించి, వీరికి నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి కుమారుడు యువనేత తుషార్ నాగిరెడ్డి, గండి దేవస్థానం ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ లు పాల్గొన్నారు. అనంతరం క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో పాల్గొన్న టీంలు, క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇడుపులపాయ గ్రామ పంచాయతీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో సంక్రాంతి మూడో రోజు ఘనంగా వేడుకలు







**కడప రిమ్స్, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగ సందర్భంగా మూడో రోజు కడప శిల్పారామం నిజంగా పండుగ వాతావరణంతో కళకళలాడింది. సందర్శకుల భారీ రాకతో శిల్పారామం జనసమూహంతో కిక్కిరిసిపోయింది. సాయంత్రం 5:30 గంటలకు చిన్నారులకు గాలిపటాలు పంపిణీ చేయగా, పిల్లలు ఉత్సాహంగా గాలిపటాలు ఎగరేస్తూ సందడి చేశారు. అనంతరం సాయంత్రం 6:30 గంటలకు మిస్పా వారి సహకారంతో చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లికి చెందిన రాజేష్ బృందం పల్లె జానపదాలు, శాస్త్రీయ నృత్యాలు, సినీ నృత్యాలతో అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంటినెంటల్ కాఫీ ఆర్ఎస్ఎం పూర్ణ చంద్ర రావు హాజరై వేడుకలకి శోభ చేకూర్చారు. శిల్పారామం పరిపాలన అధికారి ఎస్. కృష్ణ ప్రసాద్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు సజావుగా నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపారు.

# యోగి వేమన జయంతి వేడుకలు

**వై. వి.యు. పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** యోగివేమన విశ్వవిద్యాలయంలో యోగి వేమన జయంతి వేడుకలు ఈనెల 19 వ, తేదీ నిర్వహించనున్నట్లు ప్రజా సంబంధాల విభాగ సంచాలకులు డాక్టర్ పి సరిత తెలిపారు. ఉదయం 11.00 గంటలకు విశ్వవిద్యాలయ అధికారులు యోగి వేమన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తారన్నారు. మధ్యాహ్నం 3.15 గంటలకు విశ్వవిద్యాలయంలోని నూతన పరిపాలనా భవనంలోని అన్నమాచార్య సెనేట్ హాల్ లో సమావేశం జరుగుతుందన్నారు. గుంటూరుకు చెందిన రిటైర్డ్ ప్రిన్సిపాల్, కవి, ప్రముఖ పండితులు ,సంగీతకారులు డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు ఈ సభలో ప్రసంగిస్తారని వివరించారు. బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధనా స్కాలర్లు, విద్యార్థులు హాజరుకావాలని ప్రిన్సిపల్ సర్కులర్ జారీ చేశారని తెలిపారు.

# వైభవం.. పార్వేట ఉత్సవం

## ఎర్రగుంట్లలో కన్నులపండువగా ఉత్సవం

## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు





**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** వంద లాదిమంది భక్తుల ఆంజనేయ స్వామి నామ స్మరణతో, జైశ్రీరామ్ అంటూ ఎర్రగుంట్ల ప్రతిధ్వనించింది. పల్లకిపై కొలువుదీరిన ఆంజనేయ స్వామి దర్శనంతో భక్తజనం మైమరిచిపో యింది. సంక్రాంతి తర్వాత కనుమ రోజు ఆనవాయితీగా నిర్వహిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి పార్వేట ఉత్సవం శుక్రవారం వైభవంగా సాగింది. స్థానిక నడి ఊరిలో ఉన్న రామాలయం గుడి వద్ద నుంచి ఆంజ నేయస్వామి ఉత్సవిగ్రహాన్ని పల్లకిపై ఊరేగింపుగా వ్యవసాయం మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో వచ్చారు. వివిధ ప్రాంతాలనుంచి వందలాదిమంది ప్రజలు పార్వేట ఉత్సవాన్ని చూడటానికి సాయంత్రం మార్కెట్ యార్డులోకి తరలివచ్చారు. ఇక్కడ భక్తులు వందలాదిమంది స్వామివారిని దర్శించుకుని కొబ్బరికాయలు కొట్టారు. కోలాటాల, భజనల తో ఉత్సవం సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎర్రగుంట్ల సీఐ విశ్వనాథరెడ్డి పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు గ్రామ ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా సీతారాముల కళ్యాణం

## ఆలయ ప్రధాన సేవకులు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని రామాపురం మహా పుణ్యక్షేత్రంలో మకర సంక్రాంతి సందర్భంగా సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన సేవకులు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే వేద పండితులు అన్నపు రాజు జగదీష్ శర్మ వేద మంత్రాలతో డబ్బు వాయిదాలతో అత్యంత వైభవంగా నిర్వహించారు రామపురి క్షేత్రంలో సంక్రాంతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మూడు రోజులపాటు స్వామివార్లకు పూజలు నిర్వహించారు మండల పరిధిలో కాకుండా జిల్లా వ్యాప్తంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి ఉత్సవాలు



**కమలాపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చదివిరాళ్ల రామాపురం, కమలాపురం, కోగటం, సంబటూరు, నేట్టపల్లి, పెద్దచెప్పలి, ఎర్రగుడిపాడు, తదితర గ్రామాలలో నిర్వహించిన సంక్రాంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి శుక్రవారం మూడవరోజు కనుమ సందర్భంగా భక్తులు పలు ఆలయాలలో స్వామివారి దర్శించే ప్రత్యేక పూజలు నిర్వహించారు చదివిరాల, ఎర్రగుడి పాడు, గ్రామాలలో నిర్వహించిన కుందేలు ఫార్వేట ఉత్సాహంగా నిర్వహించారు. కుందేలు పట్టుకునేందుకు యువత పోటాపోటీ పడ్డారు అనంతరం చదిపిరాల గ్రామంలో నిర్వహించిన గ్రామోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

## అంబరాన్నంటిన సంక్రాంతి సంబరం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** భోగి మంటల ధగధగ వెలుగులతో ధాన్యపురాశుల ముగ్గులు వేసి సంక్రాంతిలక్ష్మికి ప్రతి ఇల్లు స్వాగతం పలికి, బంధుమిత్రులందరినీ ఆహ్వానించి, చిన్నారులకు భోగిపళ్ళ వేడుకలు, పొంగళ్ళు, ఆటలు, పాటలు, నృత్యాలు, సంగీతం, వినోదం లాంటి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో యువత, మహిళలు, వృద్ధులు వారూవీరూ అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరూ పాల్గొని అన్ని విభాగాల్లో అలరిస్తూ ఆధునికతను సంతరించుకున్నప్పటికీ మన సంస్కృతి, సాంప్రదాయాలను అనుసరిస్తూ స్థానిక శ్రీ సాయిరాజేశ్వరికాలనీలో పల్లెటూరి వాతావరణాన్ని ప్రతిబింబింపజేస్తూ అంగరంగ వైభవంగా, ఏడాది అంతా నింపుకునే విధంగా మూడురోజుల పాటు సాగిన సంక్రాంతి సంబరాలు అందంగా అలంకరించిన ఎడ్లబండ్లుతో, సాంప్రదాయ వేషధారణలో ఆబాలగోపాలం ఆనందోత్సాహాలతో, మేళతాళాలతో, పంజాబీ నృత్య ప్రదర్శనలతో కాలనీ వీధుల గుండా ఘనంగా నిర్వహించి ప్రొద్దుటూరు పట్టణంలోనే తలమానికంగా నిలవడం, ప్రతి పండుగను ఐకమత్యంగా, అంతకు మించి సాంప్రదాయ బద్ధంగా నిర్వహించే ఘనత శ్రీ సాయిరాజేశ్వరికాలనీకే దక్కుతుందనడంలో అతిశయోక్తి లేదు.

## ఘనంగా శ్రీ సీతారాములు పార్వేట మహెూత్సవం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చెన్నమరాజు పల్లె గ్రామంలో శుక్రవారం శ్రీ ఆత్మరామస్వామి దేవాలయంలోని శ్రీ సీతారామ ఉత్సవ విగ్రహాలను అలంకరించి గ్రామ వీధుల గుండా కేరళ వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకొని స్థానిక స్కూలు వద్ద కుందేలు పిల్లను వదిలి పారువేట మహెూత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ రాజువారి వెంకటసుబ్బయ్య, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి పూజలు అందించారు. అదేవిధంగా పట్టణంలోని అగస్త్యేశ్వర స్వామి వారి ఆలయంలో కూడా ఆత్మ రామస్వామి వారి పార్వేట మహెూత్సవం నిర్వహించారు. అదేవిధంగా పట్టణ పురవీధులలో స్వామి వారి గ్రామోత్సవం సాగింది.

## ఉత్సాహంగా సాగిన ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి పార్వేట మహెూత్సవం



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** స్థానిక బొల్లవరం లో వున్న శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి పార్వేట మహెూత్సవం శుక్రవారం కనుమ పర్వదినం సందర్భంగా ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా సాయంత్రం చెక్కభజన, దేవతా మూర్తుల వేషధారులతో నృత్య ప్రదర్శన విశేషంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ఛైర్మన్ దాదిరెడ్డి సత్యనారాయణ రెడ్డి కుందేలు ను స్వామి వారి తరపున ప్రజల్లోకి వదిలేశారు. అనంతరం స్వామివారి గ్రామోత్సవం బొల్లవరం పురవీధులలో మేళతాళాలతో, చెక్క భజనతో వైభవంగా సాగింది.

## తాళ్లపాకలో వైభవంగా జరిగిన చెన్నకేశవ స్వామి, సిద్దేశ్వర స్వామి వార్ల పారువేట ఉత్సవం



రాజంపేట,మేజర్ న్యూస్; పద కవితా పితామహులు అన్నమాచార్యుని జన్మస్థలం తాళ్లపాకలో కనుమ పండుగ రోజు సాయంత్రం నిర్వహించిన పారువేట ఉత్సవం వైభవంగా జరిగింది. శ్రీ కామాక్షి దేవి సమేత శ్రీ సిద్దేశ్వర స్వామి, శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి వార్లు వారి వారి దేవేరులతో వేరువేరు పల్లకీలలో ఊరేగుతూ పారువేట సాగించారు.అనంతరం స్వామివార్లు గ్రామంలోని మాడవీధుల్లో తిరుగుతూ భక్తులకు కనువిందు చేశారు. ఈ సందర్భంగా జరిగిన ధార్మికోపన్యాసంలో తిరుమల తిరుపతి దేవస్థానముల హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ కనుము పండుగ ప్రాశస్త్యాన్ని, పారువేట ఉత్సవ విశేషాలను భక్తులకు వివరించారు. శంఖ, చక్ర, గద, విల్లు, ఖడ్గాలతో స్వామి పారు వేటకు వెళ్లి క్రూర మృగాలను సంహరిస్తాడనే విషయం బయటకు తెలిసినప్పటికీ, మనుషులలో ఉన్న కామ, క్రోధ, లోభ, మోహ, మద, మత్సరములనే అరిషడ్వర్గాలను వేటాడడం కోసం స్వామివార్లు బయలుదేరుతారనే అంతరార్థం అందులో ఇమిడి ఉందని ఆయన సోదాహరణంగా వివరించారు.ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ, గ్రామ సర్పంచ్ శ్యామన బోయిన గౌరీ శంకర్, ఉపన్యాసకురాలు బొమ్మ రామ సుబ్బమ్మ, ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తా

### - టిడిపి సీనియర్ నేత సుకుమార్ బాబు స్పష్టం



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : పుంగనూరు పట్టణం సమీపంలో సింగిరిగుంట ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న తిరుపతి గంగమ్మ ఆలయాన్ని శుక్రవారం తెలుగుదేశం సీనియర్ నేత,విశ్రాంత డిఎస్పి సుకుమార్ బాబు సందర్శించారు.ముందుగా గ్రామస్తులు,యువత సుకుమార్ బాబుకు పూలమాల,శాలువాలతో ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా సుకుమార్ బాబు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి,సాంప్రదాయాలకు ఆలయాలు నిదర్శనమన్నారు.ఆలయ నిర్మాణం ఎంతో అద్భుతంగా జరుగుతోందని,ఇందుకు తాను 100 బస్తాలు సిమెంట్ అందజేస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా ఎస్సీ కాలనీ యువతకు వాలీబాల్ నెట్,వాలీబాల్ మరియు క్రికెట్ కిట్స్ బహుమతిగా అందజేశారు.యువత చెడువ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల్లో ప్రతిభ కనబరచాలని సూచించారు.అనంతరం సింగిరిగుంట మంజునాథ్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తానని హామీ ఇచ్చిన సుకుమార్ బాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.ఇందుకు కృషి చేసిన పి.రవి కుమారుకి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామన్నారు.మరింత మంది దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు.

## సంక్రాంతి సందడి, సంబరాల్లో బిటెక్ రవి

### రైతులకు, సంస్కృతికి ప్రతిగా నిలుస్తుంది



వేంపల్లె మేజర్ న్యూస్: సంక్రాంతి సందడి, సంబరాల్లో మాజీ ఎమ్మెల్సీ, టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ బిటెక్ రవి పాల్గొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పాములూరు రోడ్డు ప్రాంతంలో ఏర్పాటు చేసిన సంబరాల్లో ఆయన పాల్గొని మరింత శోభను తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ రామమునిరెడ్డి, నాయకుడు దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి(దిల్మాంగే)తో కలిసి సాంప్రదాయ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం బిటెక్ రవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆహ్లాదకరమైన వాతావరణంలో సంక్రాంతి పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ పండుగ రైతులకు, సంస్కృతికి ప్రతిగా నిలుస్తుందని వెల్లడించారు. సంక్రాంతి పండుగ మన తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిబింబమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఇన్సూరెన్స్ ఉద్యమ నేత చంద్రశేఖర్ బోస్ మృతి

### కా. చంద్రశేఖర్ బోస్ మరణం ఇన్సూరెన్స్ ఉద్యమానికి తీరని లోటు

### ఎల్ఐసి ఉద్యోగుల సంఘం కడప డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి



కడప సిటీ మేజర్‌న్యూస్ : ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ వ్యవస్థాపక నాయకుడైన కా. చంద్రశేఖర్ బోస్ జనవరి 16 న కోల్‌కతాలో 104 సంవత్సరాల వయస్సులో మరణించడం ఇన్సూరెన్స్ ఉద్యమానికి తీరని లోటు అని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం కడప డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎ.రఘునాథరెడ్డి ఒక పత్రిక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మరణం ఇన్సూరెన్స్ కార్మిక ఉద్యమానికి, కి, మొత్తం భారతీయ ట్రేడ్ యూనియన్ ఉద్యమానికి తీరని నష్టం కలిగించిందనీ అన్నారు.1944లో హిందుస్థాన్ కో-ఆపరేటివ్ ఇన్సూరెన్స్ సంస్థలో క్లర్క్‌గా చేరిన కా. చంద్రశేఖర్ బోస్, ఇన్సూరెన్స్ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడారనీ అన్నారు. 1951లో స్థాపనలో కీలక పాత్ర పోషించారని, అఖిల భారత స్థాయిలో జనరల్ సెక్రటరీ, వైస్ ప్రెసిడెంట్, ప్రెసిడెంట్‌గా వివిధ బాధ్యతలు నిర్వహించారనీ అన్నారు. 100 ఏళ్లు దాటినా ఉద్యమ స్ఫూర్తిని కాపాడుతూ, ప్రైవేటైజేషన్‌కు వ్యతిరేకంగా, కార్మిక హక్కుల కోసం అవిరామంగా నిలబడ్డారని, ఇలాంటి అరుదైన ఆదర్శవంతుడితో కలిసి పనిచేయడం మన అదృష్టమని రఘునాథరెడ్డి అన్నారు. ఎల్ఐసి ని ప్రభుత్వ రంగంలో బలోపేతం చేయడం, కార్మిక హక్కుల కోసం జరిగే పోరాటాలలో చురుకుగా పాల్గొనడం కా. చంద్రశేఖర్ బోస్ కి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.

## గౌరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు టౌన్ బలిజ వీధిలోని సంక్రాంతి సంబరాలు లోని భాగంగా గౌరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు గౌరమ్మ తల్లి భక్తాదులకు కోడూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామిరెడ్డి ధ్వజరెడ్డి అల్పాహార విందు ఏర్పాటు చేశారు. గౌరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్యనిర్వాహకులు రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి మందలనాగేంద్ర ,కోడూరు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిహెచ్ రమేష్ బాబు ,ఆంజనేయులు ఎంపీటీసీ, బొంపల్లి నాగరాజా పగడాలపల్లి వైసీపీ ఇంచార్జ్ వైసీపీ బీసీ కార్యదర్శి పెనుగొండ సుబ్బరాయుడు, వైసీపీ ఎస్టీ కార్యదర్శి రమణ గంగాధర్ ,వైసిపి యూత్ మండల పవన్ సాయి, పురుషోత్తం, పృథ్వి, ప్రమోద్ పాల్గొన్నారు.

## విశ్వప్రవక్త గగనతలయాత్ర చేసిన పవిత్ర రాత్రి..బడీ రాత్



కడప టౌన్, మేజర్ న్యూస్: ముస్లింలు పవిత్రంగా ఆచరించే మూడు రాత్రులలో మొదటిది షబ్ ఏ మెహరాజ్. విశ్వప్రవక్త మహమ్మద్ (స.అ.స) గగన తల యాత్ర చేసిన రాత్రిని షబ్ ఏ మెహరాజ్ అంటారు. షబ్ అంటే రాత్రి మెహరాజ్ అంటే గగనతల యాత్ర అని అర్థమని ఆస్థాన ఏ సయ్యద్ షా గౌస్ శర్మద్ పీఠాధిపతి సయ్యద్ షా ఇలియాస్ బాష తెలిపారు. ఆ రోజు రాత్రి దైవం తన ప్రియమైన మహా ప్రవక్త మహమ్మద్ (స.అ. స) ను డివిపై తన వద్దకు రప్పించుకున్న రాత్రి అని హాదీసు గ్రంధాలలో పేర్కొనబడిందని తెలిపారు.ముస్లింలు పాటించే ఐదు పూటల నమాజ్,జకాత్ దానం, రంజాన్ రోజాలు(ఉపవాసములు),హజ్ యాత్ర విధిగా ప్రసాదింప బడిన రాత్రి అని ముస్లిం సోదరుల విశ్వాసం అన్నారు.అటువంటి పవిత్ర రాత్రి ఇస్లాం క్యాలెండర్ ప్రకారం 7వనెల రజబ్ మాసం 27వరాత్రిన షబ్ ఏ మెహరాజ్ సంభవించినట్లు ప్రామాణిక గ్రంధాల ద్వారా తెలుస్తోందన్నారు. ఈ రాత్రి ఆంగ్ల క్యాలెండర్ ప్రకారం జనవరి 16 వ తేదీ శుక్రవారం రాత్రిని ముస్లింలు పవిత్ర రాత్రి షబ్ ఏ మెహరాజ్ జరుపుకుంటారు.మసీదులు అలంకరింపబడతాయి.ముస్లిం సోదరులు పరిశుభ్రంగా తయారై అల్లాహ్ నామస్మరణ చేస్తు రాత్రంత ప్రత్యేక ప్రార్థనలు జరపడం ఆనవాయితి అన్నారు.ముస్లిం సోదరులు ప్రార్థనలతో జాగరణ చేసి అల్లాహ్ కృపకు పాత్రులవ్వాలన్నారు.పండుగలు సమైక్యతకు నిలయాలని హిందు సోదరుల కనుమ పండుగ, షబ్ ఏ మెహరాజ్ ఒకే రోజు రావడం అందుకు నిదర్శనం అన్నారు.

## విజయమ్మ, రితీష్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గొంటువారిపల్లె టీడీపీ నాయకులు, కార్యకర్తలు



**కాశినాయన మేజర్‌న్యూస్:** కాశినాయన మండలం గొంటువారిపల్లె టీడీపీ యువనాయకులు వేములకోట బాదుల్లా,పాణ్యం చిన్న హుస్సేన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా శుక్రవారం బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టీడీపీ ఇంచార్జ్ రితీష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ సమస్యలపై వారికి తెలియజేశారు. అందుకు వారు స్పందిస్తూ గ్రామములో సమస్యలు ఏమన్నా ఉంటే పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు. వి.బాలుడు, పి.హుస్సేన్, పి.దస్తగిరి, వి.దస్తగిరి, వి.పీరయ్య, పక్కిరయ్య, ఖాదరయ్య, మొద్దుహుస్సేన్, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## గొంటు వారి పల్లి గ్రామంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**కాశినాయన మేజర్‌న్యూస్:** కాశినాయన మండలంలోని గొంటువారిపల్లి గ్రామంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా గ్రామంలో క్రికెట్ పోటీలు యువకులకు తెలుగుదేశం పార్టీ నాయకుడు కొండా ,రామ సుబ్బారెడ్డి హాజరై యువకులకు ఉత్సాహపూరితంగా ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2026వ సంవత్సరంలో సంవత్సరంలో భాగంగా సంక్రాంతి వేడుకలను మా పల్లె... మా గ్రామం పాడిపంటలతో, సిరిసంపదలతో, తులతూగాలని చౌడమ్మ దేవతను మూడు రోజులపాటు ఘనంగా ఊరేగింపు చేసుకుంటామని తెలిపారు. మూడవరోజు పారాటకు బాలాయపల్లె ,గంగనపల్లి, గొంటువారిపల్లె ,అనేక గ్రామాల నుండి ప్రజలు వచ్చి సంతోషిస్తారని ఆయన తెలిపారు. మీ ఊరేగింపులో సై సై అని అందరిని అబ్బురపరిచే విధంగా విన్యాసాలు చేస్తారు. అనంతరం సత్య హరిచంద్ర నాటకం మరియు చిన్నారల కోలాటాలతో పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వి .బాలుడు, సత్తార్, హసన్, దస్తగిరి, వీరయ్య , హుస్సేన్, నడిపి బాలుడు, పాల్గొన్నారు.

## చెల్లమ్మ గుర్తుగా అన్నయ్యగా పలు సేవా కార్యక్రమాలు

### పండ్లు బ్రెడ్లు పంపిణీ చేసిన రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి





**జమ్మలమడుగు మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న పేషంట్లకు ముద్దనూరు మండల వ్యవసాయ అధికారి మరియు జమ్మలమడుగు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తన చెల్లెమ్మ స్వర్గీయ కుమారి మారెడ్డి సువర్ణ లక్ష్మీ జ్ఞాపకార్థం శుక్రవారం రోగులకు పండ్లు మరియు బ్రెడ్లు, బిస్కట్స్ ప్యాకేట్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన చెల్లెమ్మ సువర్ణ లక్ష్మీ 2010 వ సంవత్సరం లో స్వర్గస్థులయారు అన్నారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరం ఆమె ఈ లోకంలో లేకున్నా ఆమె తీపి గుర్తులను, మధుర స్మృతులను గుర్తు చేసుకుంటూ తన ముద్దుల చెల్లెమ్మ గుర్తుగా సామాజిక సేవా దృక్పథంతో మానవతా విలువలతో ప్రతి సంవత్సరం ఆమె పేరు మీద సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తున్నానని తెలిపారు. మంచికి మారు పేరు చెల్లమ్మ అన్నారు. భౌతికంగా ఆమె ఈ లోకంలో లేకున్నా ఆమె మధుర స్మృతులు శాశ్వతంగా ఉంటాయని తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ఆమె తీపి గుర్తులను ఎప్పటికి ఉండేలా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని తెలిపారు.చెల్లమ్మ ఆలోచనలు చాలా గొప్పవని తెలిపారు. ఎంతో మంది హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుని సంజీవంగా ఆమె అందరి మదిలో గుర్తుండి పోయేలా మనస్సును దోచుకుంది అన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగులకు 46 మందికి పండ్లు, బ్రెడ్లు ప్యాకెట్లు, బిస్కట్స్ ప్యాకేట్స్ ను రోటరీ క్లబ్ సభ్యులు పెద్దలు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ రాము రాజేష్ కుమార్, డాక్టర్ సూర్య నారాయణరెడ్డి, డాక్టర్ యమ్.యల్ నారాయణరెడ్డి, రోటరీ కార్యదర్శి సంజీవ రాయుడు, ప్రముఖ న్యాయవాది, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ కె.మురళి ధర రెడ్డి, జోనల్ సెక్రటరీ కుండా భాస్కర్ , పార్థసారథి, శ్రీనివాసులు, ఓబుల రెడ్డి, భేపారి మహమ్మద్ రఫీ, యమ్.యల్.క్రిష్ణారెడ్డి, రిటైర్డ్ యల్ యప్ యల్ హెచ్ యమ్, ల్యాబ్ టెక్నిషియన్ ఆకుల రామచంద్ర, పుల్లయ్య, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విబిజి రాంజీ పేరు రద్దుచేయాలి

### అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం




**ప్రొద్దుటూరు టౌన్, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన విబి జి రాం జీ స్కీం ను వెంటనే రద్దు చేయాలని భోగిమంటల్లో జీవో ను అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గుర్రం డేవిడ్ రాజ్, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ముంతాజ్ లు దగ్ధం చేశారు. 2005లో మహాత్మా గాంధీ పేరుతో వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలో నరేంద్ర మోడీ ఎన్డీఏ ప్రభుత్వం రద్దుచేసి ఆ స్థానంలో కోట్ల మందికి హామీ లేకుండా గ్యారెంటీ అనే అంశాన్ని కాలరాశి, జాతిపిత మహాత్మా గాంధీ పేరు స్థానంలో జి రాంజీ పేరుతో తెచ్చిన నూతన చట్టం వల్ల 20 కోట్ల మంది గ్రామీణ పేదలకు తీవ్రమైన నష్టం జరుగుతుందని స్థానిక అమృత నగర్‌లో ఉపాధి కూలీలు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భోగిమంటలలో విబిజి రాంజీ స్కీమ్ జీవోలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గుర్రం డేవిడ్ రాజ్, మహిళ సంఘం నాయకురాలు ముంతాజ్‌లు మాట్లాడుతూ 2005 ఉపాధి హామీ చట్టం అమలు జరిగిన చోట గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలనతో పాటు, సామాజిక న్యాయం, ఆర్థిక స్వాతంత్రం తోపాటు భూస్వామ్య వర్గాలతో బేరమాడే శక్తి పేదలకు కల్పించిందని, లక్షలాది ఎకరాల పేదల భూమీ అభివృద్ధి జరిగిందని తెలిపారు. కరోనా సమయములో దేశమంతా చిన్నాభిన్నమైన గ్రామీణ ఉపాధి హామీ చట్టం కోట్లాదిమందికి ఉపాధి చూపించి అన్నం పెట్టిందన, ఆంధ్రప్రదేశ్లో వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిందని, ఇంతటి ప్రాధాన్యత కలిగిన చట్టాన్ని మరింత బలోపేతం చేయాల్సింది పోయి ఆ చట్టంలోని కీలకమైన అంశాలు గ్యారెంటీ మరియు 90:10 ని రద్దుచేసి రాష్ట్రాలకు భారం పడేలా 40 శాతం నిధులు ఖర్చు పెట్టాలని మరియు 73, 74 పంచాయతీరాజ్ చట్టానికి విరుద్ధంగా స్థానిక సంస్థలకు అధికారాలు లేకుండా పని హక్కును కాలరాస్తూ జి రాంజీ చట్టం చేయడం కోట్లాదిమంది పేదలకు తీవ్రమైన నష్టం జరుగుతుంది కాబట్టి 2005 మహాత్మా గాంధీ పేరు మీద ఉన్న చట్టాన్ని యధా విధంగా అమలు చేసి ఆ చట్టాన్ని మరింత బలం చేస్తూ కుటుంబానికి రెండు వందల రోజులు పని కేంద్ర బడ్జెట్లో రెండున్నర లక్షల కోట్లు కేటాయించాలని నూతనంగా తెచ్చిన జి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ గ్రామంలోని ఉపాధి కూలీలు, చెన్నారెడి, లక్ష్మీ దేవి, తదితరులు పాల్గొన్నారు.

## దేవరాజుపల్లిలో సంక్రాంతి ప్రీమియర్ లీగ్ విజయోత్సవం

### పుత్తా ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు





**కమలాపురం, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పుత్తా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ కమలాపురం మండల పరిధిలోని దేవరాజుపల్లి గ్రామంలో విజయవంతంగా ముగిసింది, ఈ టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచిన జట్లకు ఘనంగా బహుమతులు అందజేశారు, టోర్నమెంట్‌లో మొదటి విజేతగా పెండ్లిమర్రి టీమ్ నిలిచి రూ.50,000 నగదు బహుమతి దక్కించుకోగా, రెండవ విజేతగా తప్పెట్ల టీమ్ నిలిచి రూ.30,000 నగదు బహుమతి పొందింది, విజేతలకు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య, టిడిపి యువ నాయకుడు పుత్తా లక్ష్మిరెడ్డి, పుత్తా సాయి నరసింహారెడ్డి, యశ్వంత్ రెడ్డిలు బహుమతులు అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పెంపొందిస్తాయని తెలిపారు, గ్రామీణ స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు, భవిష్యత్తులో యువతకు మరిన్ని క్రీడా అవకాశాలు కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు.

సూర్య
www.suryaa.com
KADAPA
కడప జిల్లా
శనివారం
17 జనవరి 2026

# అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు



ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు మండలంలోని గ్రామాలలో తెలుగువారి సంస్కృతిని ప్రతిబింబించేలా సంక్రాంతి సంబరాలు కన్నుల పండువగా జరిగాయి. సంక్రాంతి సంబరాలను అత్యంత వైభవంగా నిర్వహించారు.ముందుగా తెలుగుదనం ఉఊడిపడేలా ముగ్గులు,భోగి మంటతో సంబరాలు ప్రారంభమయ్యాయి. హరిదాసు కీర్తనలు,గంగిరెద్దులూ, గాలిపటాలు,బుడబుక్కలు,కోలాటాల నడుమ, సాంస్కృతిక ప్రదర్శనలతో సంబరాలు అంబరాన్ని అంటాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు, మన సంప్రదాయ వస్త్రధారణతో వేడుకలు అలరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సంప్రదాయ పిండివంటలు,ఆటల పోటీలు,గ్రామాలలో తెలుగుధనం ఉట్టిపడేలా ఆకట్టుకున్నాయి.

# క్రికెట్ టోర్నమెంట్‌లో గంగిరెడ్డిపల్లి జట్టు విజేత



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండలంలోని గంగిరెడ్డిపల్లి లో సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్లో గంగిరెడ్డిపల్లి జట్టు విజేతగా నిలిచినట్లు టిడిపి సీనియర్ నేత భాస్కర్ నాయుడు తెలిపారు. సంక్రాంతి సందర్భంగా జరిగిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ లో రేఖలకుంట తాండ జట్టుపై గంగిరెడ్డిపల్లి జట్టు ఘన విజయం సాధించింది. ఫైనల్ విజేతకు భాస్కర్ నాయుడు ఐదువేలు నగదు తో పాటు ట్రోఫీ, రన్నర్ జట్టుకు మూడు వేలు నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా క్రికెట్ క్రీడాకారులను అభినందించి ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత దుర్వ్యసనాలకు దూరంగా ఉండి క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తి చూపి ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులతో పాటు జన్మభూమి, రాష్ట్రం, దేశానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. గంగిరెడ్డిపల్లెలో తరచూ క్రీడలను ఏర్పాటు చేసి యువతను ప్రోత్సహిస్తున్న భాస్కర్ నాయుడును యువ క్రీడాకారులు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మస్తాన్ రెడ్డి, చాంద్ భాషా, చంద్రశేఖర్ నాయుడు, పంచాయతీలోని క్రీడాకారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా కనుమ పండుగ సంబరాలు



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండలంలో శుక్రవారం సంక్రాంతి పండుగలో భాగమైన కనుమ పండుగ స్థానిక గ్రామీణ ప్రాంత పాడి రైతులు, ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఏడాది పొడవునా వేసి పశువులు సేద్యం లో సహాయపడిన పశువులు, పాల ఉత్పత్తితో కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలబడిన పాడి ఆవులను శుభ్రం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి సుందరంగా అలంకరించి గ్రామాల పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గ్రామ శివార్ల లోని చిట్లకుప్ప వద్దకు పశువులను తీసుకెళ్లి కాటమరాజు విగ్రహానికి పూజలు నిర్వహించి పాడి పశువులు అభివృద్ధి చెంది పంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నారు. అనంతరం చిట్ల కుప్పకు నిప్పు పెట్టి ఆ మంటలు చుట్టూ మూడు మార్లు ప్రదక్షిణలు చేయించి పశువులను ఇండ్లకు తరలించారు.

# విజయభారతి అధినేత ఎన్.సేతు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

### - హాజరైన ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా



మదనపల్లె,మేజర్ న్యూస్ : విజయభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు ఆధ్వర్యంలో ఈడిగపల్లెలోని ఆయన ఫామ్ హౌస్ నందు శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి.ఆయన ఆహ్వానం మేరకు మదనపల్లి శాసనసభ్యులు ఎం.షాజహాన్ బాషా ఈ సంబరాలలో పాల్గొని సందడి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ ఎన్.సేతు అనుసరిస్తున్న విధానాలు అందరికీ ఆదర్శనీయమన్నారు.ఎంతోమంది విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యబోధన అందిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని,అంతేకాకుండా నిరుపేద విద్యార్థులకు ఉచితంగా విద్య బోధన అందిస్తున్నారని కొనియాడారు.సమాజసేవ కార్యక్రమాలలో తనదైన పాత్ర పోషిస్తున్నారని,ఆయనతో కలిసి ఏ కార్యక్రమంలో పాల్గొన్న తనకు కొత్త అనుభూతినిస్తుందని హర్షం వ్యక్తం చేశారు.అనంతరం డాక్టర్ ఎన్.సేతు మాట్లాడుతూ నిరంతరం ప్రజలతో మమేకమై వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్న డైనమిక్ ఎమ్మెల్యే షాజహాన్ బాషా అని కొనియాడారు.ఎంతో బిజీగా ఉన్నప్పటికీ తాము నిర్వహించే కార్యక్రమాలకు ఆహ్వానిస్తే తప్పకుండా హాజరవుతూ తన ప్రసంగాలతో విద్యార్థులలో ప్రేరణ నింపుతున్నారన్నారు.అనంతరం వారిరువురూ కాసేపు సరదాగా గడిపారు.

# ఘనంగా ముగిసిన సంక్రాంతి సంబరాలు



సంబేపల్లి మేజర్ న్యూస్ : మండలంలో సంక్రాంతి సంబరాలు శుక్రవారం తో ఘనంగా ముగిశాయి పశువులను అలంకరించి డప్పు వాయిద్యాల నడుమ బాణా సంచ తేల్చుకుంటూ చిట్ల కుప్ప వద్దకు వెళ్లి కాటమరాజుకు ప్రత్యేక పూజలు చేసి అనంతరం కుప్పకు అగ్గిపెట్టి మొక్కులు తీర్చుకున్నారు ఆలయం వద్ద భక్తులకు తీర్థప్రసాదాలను పంచిపెట్టారు

# కనుమ పండుగ సందర్భంగా గోమాతకు పూజ చేసిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



రైల్వే కోడూరు రూరల్ మేజర్న్యూస్ : రైల్వే కోడూరు వైయస్సార్సీపీ కార్యాలయంలో సంక్రాంతి పండుగలో భాగంగా మూడవ రోజు శుక్రవారం కనుమ పర్వదినాన్ని పురస్కరించుకొని రైతులకు పంటలను చేతికి అందించడంలో సహాయం చేస్తున్న గోమాతలకు పూజా కార్యక్రమాలు వైయస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,మాజీ శాసన సభ్యులు కొరముట్ల శ్రీనివాసులు నిర్వహించారు.ఈ ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో ఉన్న ఓబులవారిపల్లి పుల్లంపేట పెనగలూరు చిట్వేల్ రైల్వే కోడూరు తో సహా ప్రజలందరూ నియమాలు పాటించి, చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరూ, గొబ్బెమ్మలు, విద్యుత్ వైర్లు దగ్గర జాగ్రత్తలు వహించి ,ఆనందోత్సాలతో పండుగను జరుపుకోవాలని మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు సూచించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ సమారాధన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి




పెద్ద తిప్ప సముద్రం మేజర్ న్యూస్ : పెద్ద తిప్ప సముద్రం మండలంలోని టి.సదుం ఉపసర్పంచ్ మధుకర్ రెడ్డి ఆయన తల్లి ఇటీవల మృతి చెందడంతో శుక్రవారం చెన్న రాయిని పల్లిలో స్వగ్రామానికి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి వైకుంఠ సమారాధన కార్యక్రమానికి విచ్చేసిన వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు కలిసి అధిక సంఖ్యలో అక్కడికి చేరుకొని స్వర్గస్తులైన పి నిర్మలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సిపి సుబ్బారెడ్డి. సిపి ప్రకాష్ రెడ్డి (బాబు) సిపి వేణుగోపాల్ రెడ్డి. పుల్లా రెడ్డి గారి ఫ్యామిలీ. తో పాటు మాజీ ఎంపీపీ పాగొండ ఖలీల్. పిటీయం జడ్పిటిసి ఉంగరాల శివన్న. ఎంపీటీసీ కందుకూరు కేశవ.బూర్లపల్లి సర్పంచ్ బూచ్చి గారి సుబ్బిరెడ్డి. నవాబు కోట సర్పంచ్ అనసూయ మంజునాథరెడ్డి. నియోజకవర్గ ప్రచార కమిటీ విభాగం అయుబ్ భాష. సంపతి కోట ఉపసర్పంచ్ మధుకర్ రెడ్డి. కోట్లోని వెంకట్ రెడ్డి పోతుపేట శివారెడ్డి.చంద్ర. ప్రదీప్ రెడ్డి.సాయి. ప్రవీణ్ కుమార్ రెడ్డి నక్కా మహేష్. పాగొండ రఫీ. పప్పు రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెగా రక్తదానం విజయవంతం చేయండి



చిన్న మండెంమేజర్.న్యూస్ : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, నటసార్వభౌమ నందమూరి తారక రామారావు 30 వర్ధంతి సందర్భంగా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో జరుగుతున్న మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని మండల కేంద్రంలోని టిడిపి యువకులు శుక్రవారం పోస్టర్లను విడుదల చేసి పురవీధుల్లో అతికించారు ఈ సందర్భంగా యువ నాయకుడు తోహిద్ ఖాన్ మాట్లాడుతూ....మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు ఈ మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వ్యక్తులను కాపాడిన వారమైతామని అన్నారు అలాగే ప్రసాద్ బాబు జన్మదిన వేడుకలు ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో టిడిపి శ్రేణులు పాల్గొనాలని పిలుపునిచ్చారు

# మల్లయ్య కొండలో కోలాటా సంబరాలు..



తంబళ్లపల్లె,మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండల కేంద్రం సమీపంలోని మల్లయ్య కొండలో సంక్రాంతి పండుగ సందర్భంగా వందలాదిగా భక్తులు మల్లికార్జున స్వామి కి ప్రత్యేక పూజలు, అర్చనలు , అభిషేకాలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలో చెక్కభజనలు, కోలాటాలు, పండరి భజనలు నిర్వహించి అలరించారు. గురువారం రాత్రి కళాకారులు శివనామస్మరణ తో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సంక్రాంతి సందర్భంగా మల్లయ్య కొండకు వేలాదిగా భక్తులు తరలి రావడంతో మల్లయ్య కొండ భక్తులతో కిటకిటలాడింది. అదేవిధంగా కోసువారిపల్లి శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి ఆలయం, చంద్రమౌళేశ్వరాలయం, తంబళ్లపల్లి కోదండ రామాలయం, శివాలయం, సాయిబాబా ఆలయం, గంగిరెడ్డిపల్లి మద్దెమ్మ ఆలయం, కుక్క రాజు పల్లి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## టిడిపి సీనియర్ నేత రాటకొండ బాబురెడ్డి పుట్టినరోజు వేడుకలు

### - శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : టిడిపి సీనియర్ నేత రాటకొండ బాబురెడ్డి పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరై పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి రాటకొండ బాబురెడ్డి విశేషమైన కృషి చేశారన్నారు.నిరంతరం ప్రజలతో మమేకమవుతూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.అందరినీ చిరునవ్వుతో పలకరించే మనస్తత్వం కలిగిన నాయకుడు అని కొనియాడారు.వారి కుటుంబం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేసిందని గుర్తు చేశారు.ఆ భగవంతుడు ఆశీస్సులతో ఆయన ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

## యనమల భాస్కర్ ను సన్మానించిన ఎన్ఆర్ పురం వాసులు



రైల్వేకోడూరు మేజర్న్యూస్ : రైల్వే కోడూరు జనసేన పార్టీ నాయకులు యనమల భాస్కర్ ని వారి స్వగ్రామం ఎన్ఆర్ పురం లో ఆప్యాయంగా కలిసిన పెనగలూరు మండల జనసైనికులు. ఈ సందర్భంగా అనేక సమస్యలు అలాగే జనసేన పార్టీ బలోపేతం గురించి వారితో చర్చించారు. యనమల భాస్కర్ మాట్లాడుతూ మీ సమస్యలకి నేను అండగా ఉంటాను, జనసేన పార్టీ బలోపేతం దిశగా మనం అందరం కలిసి పని చెయ్యాలని దిశ నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న జనసైనికులు అందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు.

## పురవీధుల్లో వృషభాచలేశ్వరుడు విహారింపు

### - ఘనంగా స్వామివారి గ్రామోత్సవం



వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోనీ పురవీధుల్లో శ్రీలక్ష్మి వృషభాచలేశ్వరుడు విహరిస్తూ భక్తులకు అభయమిచ్చారు. ధనుర్మాసం ముగింపు సందర్భంగా స్వామి వారి గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పురవీధుల్లో భక్తులు టెంకాయలు కొట్టి భక్తీని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి ఛైర్మన్ పివి రమణ, సభ్యులు సుబ్రమణ్యం, పెద్ద రెడ్డయ్య, రామచంద్రుడు, నారాయణ, ఆలయ ఇఓ సుభాష్, సిబ్బంది రంగప్రసాద్, దాసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి సూర్య క్యాలెండర్ల ఆవిష్కరణ



**పెద్దతిప్పసముద్రం మేజర్న్యూస్ :** నేటి దినపత్రిక సూర్య నూతన క్యాలెండర్లను తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి పెద్ద తిప్ప సముద్రం మండల రిపోర్టర్ ఎస్ఎం రఫీ తో కలిసి ఆవిష్కరించారు. శుక్రవారం నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్లు 2026 సంవత్సర క్యాలెండర్లను ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి తోపాటు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు కలిసి ఘనంగా ఆవిష్కరించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి మాట్లాడుతూ ఎప్పటికప్పుడు దేశ, రాష్ట్ర,మండల, గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి తాజా సమాచారాన్ని ప్రజలకు చేరవేస్తూ నేటి దినపత్రిక సూర్య ప్రచురించే కథనాలు ప్రజల మన్ననలను పొందుతున్నట్లు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రజలకు ఉపయోగపడే విధంగా సేవలు అందిస్తున్న ఈ దినపత్రిక మరింత ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఈ ఏడాది రైతులకు అన్ని శుభాలు కలగాలని, విద్యార్థులు, మహిళలు, ఉద్యోగస్తులు, క్రీడాకారులు అన్ని రంగాల్లో రాణించాలని, ప్రతి ఒక్కరి పై భగవంతుని ఆశీస్సులు ఉండాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు సిపి సుబ్బారెడ్డి సిపి వేణుగోపాల్ రెడ్డి టి.సదుం ఉప సర్పంచ్ మధుకర్ రెడ్డి బూర్లపల్లి సర్పంచ్ బూచ్చి గారి సుబ్బిరెడ్డి. నవాబు కోట సర్పంచ్ అనసూయ. జడ్పిటిసి ఉంగరాల శివన్న. కందుకూరు ఎంపీటీసీ కేశవ పులికళ్ళు.సర్పంచ్ పూల గిరీష్. వైయస్ఆర్సీపీ యువ నాయకులు చరణ్. పోతు పేట కొట్లో?ని వెంకట్.. శివారెడ్డి. వైఎస్ఆర్సిపి ప్రచారం విభాగం అయూబ్ భాష బొమ్మ వెంకటరమణ. ముని రెడ్డి.చంద్ర.స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వాసవి మాల దీక్ష వారి ఆధ్వర్యంలో ఘనంగా కన్యక పూజ

### బద్వేల్ పట్టణంలో భారీ ఎత్తున తరలివచ్చిన భక్తులు





బద్వేల్ మేజర్ న్యూస్ : బద్వేల్ పట్టణంలో అమ్మవారిశాలలో శ్రీ కన్యకా పరమేశ్వరి వాసవి దీక్ష పరులు ఆధ్వర్యంలో కన్యకల పూజను శుక్రవారం స్థానిక అమ్మవారిశాల నందు వాసవి దీక్ష వారి ఆధ్వర్యంలో 10 సంవత్సరాల లోపు ఉండే కన్యకులకు 51 మంది చిన్నపిల్లలకు అమ్మవారి సన్నిధిలో పూజా కార్యక్రమంలో నిర్వహించి వారిలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి చూసుకుంటూ వాసవి దీక్షాపరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కన్యకులకు కానుకలు 18 రకాల బహుమతులు ఇచ్చి వారికి అమ్మవారి అనుగ్రహం కలగాలని వారు కోరారు . ఈ సందర్భంగా వాసవి దీక్ష గురు వాసవి చంద్ర స్వామి మాట్లాడుతూ కన్యకల పూజలను ఆర్యవైశ్య వర్తక సంఘం అదేవిధంగా దాతల సహకారముతో పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించ మన్నారు. కన్యకలను వాసవి దీక్షాపరులైనటువంటి బృందం మనస్ఫూర్తిగా ఆశీర్వదించి చిన్నపిల్లవారు అమ్మవారితో సమానమని వారు పేర్కొన్నారు. అనంతరం 350 మందికి అల్పాహారాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమంలో గురు వాసవి గోనుగుంట్ల చందు, గూడూరు ఓబయ్య , కొలిశెట్టి సుబ్రహ్మణ్యం, గోనుగుంట్ల అఖిల్, ఎడ్లపల్లి సాయికిరణ్, మాలపాటి శివ, మాలపాటి మనోజ్, తులసి సుబ్రహ్మణ్యం, పలువురు వాసవి దీక్షాపరులు పాల్గొన్నారు.

## మైదుకూరులో వైభవంగా పార్వేట ఉత్సవం



మైదుకూరు మేజర్ న్యూస్ : సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా కనుమ పండగ రోజున కడప జిల్లా మైదుకూరు పట్టణం లో శ్రీ లక్ష్మీ మాధవరాయ స్వామి పార్వేట ఉత్సవానికి చుట్టుపక్కల గ్రామ ప్రజలు విశేషంగా పాల్గొన్నారు శ్రీదేవి భూదేవి సమేతంగా అశ్వ వాహనం పై భక్తులకు దర్శనం ఇస్తూ 16 గ్రామాలలో పార్వేటకు బయలుదేరారు. దేవస్థాన కమిటీ చైర్మన్ బెల్లం సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేద పండితుల ఆశీర్వచనం తో బయలుదేరాడు. అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ లక్ష్మీ మాధవరాయ స్వామి పార్వేట ఉత్సవంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చెక్క భజన, కోలాటం వివిధ వేషధారణలో కళాకారులు ప్రజలను ఆకట్టుకున్నారు.

## ఊటుకూరు బలిజ వీధిలో ఘనంగా గొబ్బెమ్మ వేడుకలు





రాజంపేట రూరల్ మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగన ప్రతి గ్రామంలో గొబ్బెమ్మ ను ఏర్పాటు చేసి ఉత్సవాలు చేయడం ప్రతి గ్రామంలో అనవాయితీ... ఇందులో భాగంగానే రాజంపేట మండలం ఊటుకూరు గ్రామం బలిజి వీధిలో శుక్రవారం గొబ్బెమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం గ్రామంలో లైటింగ్ సెట్టింగ్ లు, విద్యుత్ దీపాలు, సౌండ్ సిస్టం లు ఏర్పాటు చేసి చిన్నపిల్లలు, మహిళలు కోలాటం కార్యక్రమంతో గొబ్బి వేడుకలు ప్రారంభించారు. అనంతరం మహిళలు గొబ్బెమ్మ పాటలు పాడుతూ గొబ్బియలు తట్టారు. పెద్ద ఎత్తున భజన కార్యక్రమాలు చేశారు. గొబ్బెమ్మ వేడుకల సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంట కల్లాపి చల్లి ముగ్గులు వేసి అందంగా ముస్తాబు చేసుకున్నారు. రాత్రి 12:00 వరకు గొబ్బియాలు పాడుతూ ఎంతో సంతోషంగా గొబ్బెమ్మ వేడుకలు నిర్వహించుకొని శనివారం ఉదయం తెల్లవారుజామున గొబ్బెమ్మను నిమజ్జనం చేశారు. గ్రామంలోని చిన్న, పెద్ద, చిన్నారులు, మహిళలు, యువతి యువకులు ఈ గొబ్బెమ్మ వేడుకల్లో పాల్గొని సంతోషంగా పాల్గొని గొబ్బెమ్మ ను నిమజ్జనం చేసి సంక్రాంతి వేడుకలను మించుకున్నారు.